# రాష్ట్రంలో భారీ భూకుంభకోణం



హైదరాబాద్: రాష్ట్రంలో భారీ భూకుంభకోణం జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఏకంగా నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమిని కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముఠా కుట్ర చేస్తున్నదని ఆయన సంచలన ఆరోపణ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయిందని విమర్శించారు.తెలంగాణ భవన్‌లో కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూములు ఎక్కడున్నా రేవంత్ ముఠా అక్కడ వాలిపోతోందని అన్నారు. ఎంతో విలువైన భూములపై రేవంత్ కుటుంబసభ్యుల కన్ను పడిందని ఆరోపించారు. బాలానగర్ పరిసరాల్లో సుమారు 9300 ఎకరాల భూకుంభకోణం జరుగుతోందని చెప్పారు. బాలానగర్, కాటేదాన్, జీడిమెట్లలో రేవంత్ తన వాళ్లకు భూములిచ్చారని విమర్శించారు. మొత్తం నాలుగు లక్షల కోట్ల కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. జపాన్‌లో ఉన్నప్పుడు కూడా ఆ భూమికి సంబంధించిన ఫైల్‌పై రేవంత్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రతి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం హైదరాబాద్‌లో అతిపెద్ద భూకుంభకోణానికి తెరలేపిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో 2022లో భూముల రెగ్యులేషన్ కోసం చట్టం తీసుకొచ్చామని, భూములకు వంద శాతం ఫీజులు చెల్లించేలా నిబంధన చేర్చామని కేటీఆర్ తెలిపారు. భూములు వేరేవాళ్లకు అమ్ముకుంటే రెండు వందల శాతం చెల్లించాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు పట్టించుకోకుండానే భూ కేటాయింపులు చేసిందని విమర్శించారు. 30 శాతం చెల్లిస్తే రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులు ఇచ్చారని ఆరోపించారు. ఇకపోతే రేవంత్ రెడ్డి నన్ను అరెస్టు చేసే ధైర్యం చేయరు. ఈ ఫార్ములా రేస్ కేసులో ఏమీ లేదని రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. ఏ తప్పూ చేయలేదు.. లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కడియం శ్రీహరిని కాపాడేందుకు దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే ప్రభుత్వం పరువు పోతుందని ముందుగానే ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించేందుకు సిద్ధమవుతున్నారు. ముందుగా జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తాయి. ఆ తర్వాత ఉప ఎన్నికలు వస్తాయి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రైతుల ఆత్మహత్యపై స్పందించరేం



హైదరాబాద్: ఒక్క రైతు కూడా భూ సమస్య వల్ల ఆత్మహత్య చేసుకోకూడదు. రైతుల భూమి హక్కులు 100 శాతం కాపాడతాం అని ఎన్నికల ప్రచారంలో అదరగొట్టిన రేవంత్ రెడ్డికి మీ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల వద్ద, తహసిల్దార్ కార్యాలయాల వద్ద జరుగుతున్న రైతు ఆత్మహత్యాయత్నాలు కనిపించడం లేదా అని మాజీ మంత్రి హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అధికారం లోకి వస్తే 3 నెలల్లో భూమి సమస్యలు పరిష్కరిస్తాం అన్న హామీ ఏమైంది రేవంత్ రెడ్డి అని నిలదీశారు. భూముల రికార్డులు సరిచేస్తాం, రైతుల హక్కులు కాపాడతాం అని చెప్పి మీరు రెండేళ్లుగా కుంటి సాకులు చెబుతూ రిజిస్ట్రేషన్లు చేయకుండా రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. రైతు భూమి మీద ఆ రైతుకే హక్కు లేకుండా చేస్తున్న దుర్మార్గ ప్రభుత్వం మీది. ఇది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం. ఆపదకో, అవసరానికో ఉన్న భూములు అమ్ముకోలేక.. అధిక వడ్డీకి రుణాలు తీసుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.ప్రజా పాలన దరఖాస్తులు ఏమయ్యాయి? రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని అన్నారు. ధరణి పేరు మార్చి తెచ్చిన భూ భారతి ఏమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే మీ ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? నెలల తరబడి రెవెన్యూ ఆఫీసులు,కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా రైతులు, ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారమవడం లేదు. ఇప్పటికే మీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వల్ల 700 పైగా అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారు. రుణమాఫీ కాక, రైతు భరోసా అందక, పంట బోనస్ ఇవ్వక పోవడంతో రైతులు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, రెవెన్యూ శాఖ మేలుకుని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, రైతు ఆత్మహత్యలు చేసుకోకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# పత్తి, సోయాబిన్ కొనుగోళ్లలో నిర్లక్ష్యం

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లాలోని పత్తి ,సోయాబిన్ కొనుగోళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వైఖరిని నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. హైదరాబాద్ –నాగపూర్ జాతీయ రహదారి 44 పై నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు భారీగా తరలివచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా జాతీయ రహదారిపై బైఠాయించిన రైతులు నిరసన తెలిపారు. పంటల కొనుగోలలో రెండు ప్రభుత్వాలు నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని నాయకులకు తెలిపారు. సీసీఐ తేమశాతం పేరిట పత్తిని మద్దతు ధరతో కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర లభించకపోవడంతో మధ్య దళారులకు విక్రయించి పత్తి క్వింటాలుకు రూ.1500 చొప్పున నష్టపోతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు ఏడు క్వింటాళ్లు మాత్రమే సీసీఐ కొనుగోలు చేస్తుందని, మిగిలిన పత్తిని రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారని తెలిపారు. సోయాబీన్ కొనుగోలు సైతం పలు నిబంధనలు అమలు చేస్తున్నారని, వేలిముద్ర తప్పనిసరి చేయడంతో రైతులు పంటను అమ్ముకునే పరిస్థితి లేదని వాపోయారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న సోయాబిన్ పంటను మార్క్ ఫెడ్ కొనుగోలు చేయకపోవడంతో ప్రైవేటు వ్యాపారులకు విక్రయించిన నష్టపోతున్నారని తెలిపారు. పంటల కొనుగోలులో నిబంధనలు ఎత్తివేసే వరకు ఆందోళన నిర్వహించనునట్లు అఖిలపక్షం నాయకులకు తెలిపారు. రైతుల ఆందోళన ఫలితంగా జాతీయ రహదారిపై వాహనాలు ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి.

# దుబాయ్ ఎయిర్ షోలో ప్రమాదం

**ప్రదర్శన సమయంలో కుప్పకూలిన తేజస్**

న్యూఢిల్లీ: దుబాయ్‌లో జరుగుతున్న ఎయిర్ షోలో ప్రమాదం చోటు చేసుకుంది. భారత్‌కు చెందిన తేజస్ యుద్ధ విమానం కూలిపోయింది. ఎయిర్ షోలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ప్రదర్శన జరుగుతుండగా.. విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఆ వెంటనే పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా భయాందోళనకర వాతావరణం నెలకొంది. పైలట్ ప్రమాదం నుంచి బయటపడ్డాడా..? లేదా..? అన్నది స్పష్టంగా తెలియలేదు. కానీ, ప్రమాద తీవ్రతను చూస్తుంటే పైలట్ బతికే ఛాన్స్ లేదనే తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృష్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కూడా ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. కాగా, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ యుద్ధ విమానాన్ని బెంగళూరులోని హిందూస్తాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ తయారు చేసింది.

# త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ



హైదరాబాద్: 65 ఐటీఐ కళాశాలలను ఏటీసీలుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జేఎన్టీయూ ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదని.. ఇది దేశానికి, ముఖ్యంగా తెలంగాణకు గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. ఇంజనీర్లను తయారు చేసే శక్తివంతమైన దేశ ఇంజిన్ అని ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభ ప్రపంచానికి ఎంతో గర్వకారణమన్నారు. విద్య అనేది ఖర్చు కాదని, భవిష్యత్తును నిర్మించే పెట్టుబడని విద్యార్థులకు భట్టి విక్రమార్క సందేశం ఇచ్చారు. ఉద్యోగాలు వెతికే వారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగాలని సూచించారు. మొదటి 60 ఏళ్ల కంటే, వచ్చే 60 ఏళ్లు మరింత మహోన్నతంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు.

# ఢిల్లీలో ప్రమాదకరంగా గాలి కాలుష్యం



న్యూఢిలీ: ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలకు చేరుకుంది. పలు ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. గత నెల ఢిల్లీ – ఎన్‌సీఆర్ ప్రాంతాల్లోని 80 శాతం ఇళ్లలో విషపు గాలి కారణంగా కనీసం ఒక సభ్యుడు అనారోగ్యానికి గురైనట్లు సర్వేలు చెబుతున్నాయి. గాలి కాలుష్యం కారణంగా ప్రజల ఆయుర్దాయంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కూడా పూర్తి స్థాయిలో ప్రజలకు రక్షణ లభించటం లేదు. మాస్కులు, ఎయిర్ ప్యూర్గి÷యైర్లు కొంత మేరకు మాత్రమే రక్షణ ఇస్తాయని, కాలుష్యాన్ని నియంత్రించడానికి పాలసీలో మార్పులు రావాలని వైద్యులు సూచిస్తున్నారు. కాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధించింది. ఢిల్లీలో కాలుష్యం పెరుగుతుండటంతో స్పోర్ట్స్ యాక్టివిటీస్ ఆపేయాలని రెండు రోజుల క్రితం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం అయింది. సాధారణంగా ఢిల్లీలోని స్కూల్స్ చలికాలంలో స్పోర్ట్స్ మీట్స్ కండక్ట్ చేస్తూ ఉంటాయి. కాలుష్యం పెరగటంతో నవంబర్, డిసెంబర్ నెలలో నిర్వహించే క్రీడలను నిర్వహించొద్దని ఢిల్లీ ప్రభుత్వం స్కూళ్లను ఆదేశించింది. ఇకపోతే ఢిల్లీలో గాలి నాణ్యతలు క్షీణించాయి. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ప్రమాదకర స్థాయిలో గాలి నాణ్యతలు నమోద్యాయి. దీంతో ఆ గాలి ప్రాణాంతకంగా మారుతుందని పలువురు నిపుణులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో 80 శాతం నివాసితులు గాలి నాణ్యతలు క్షీణించడం వల్ల అనారోగ్యాల పాలవుతున్నారు. కనీసం కుటుంబంలో ఒక్కరైనా శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని పలు సర్వేలు వెల్లడించాయి. మాస్క్‌లు, ఎయిర్ ప్యూర్గి÷యైర్‌లు కొంత రక్షిస్తున్నప్పటికీ.. ఈ సమస్యను పరిష్కరించడానికి ఏడాది పొడవునా కచ్చితమైన విధాన మార్పు అవసరమని వైద్యులు సూచించారు. శుక్రవారం ఉదయం 9 గంటల సమయానికి ఎక్యూఐ 370 స్థాయి వద్ద నమోదైంది. దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెరీపూర్ కేటగిరీలో వర్గీకరించింది. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ఎక్యూఐ తీవ్ర స్థాయిలో నమోదైంది. చాందినీ చౌక్, ఆనంద్ విహార్, ముండ్కా, బవానా, నరేలా, డిటియు– వజీర్‌పూర్‌లలో 400కి పైగా ఎక్యూఐ నమోదైంది. 18 పర్యవేక్షణా కేంద్రాల్లో 400 పైగానే ఎక్యూఐ నమోదైంది. గత కొన్ని రోజుల్లోనే కాకుండా.. వచ్చే వారంలో ఆరు రోజులు కూడా తీవ్ర ప్రమాదకర స్థాయిలోనే గాలి నాణ్యతలు నమోదయ్యే అవకాశం ఉందని భూశాస్త్రాల మంత్రిత్వశాఖ అంచనా వేసింది. గాలి కదలికలు సరిగ్గా లేకపోవడం, శీతాకాలం కారణంగా గాలి నాణ్యతలు ప్రమాదకర స్థాయిలో నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఢిల్లీలో గాలి ఎంత కాలుష్యంగా ఉందో నెట్టింట వైరల్ అవుతున్న ఫొటోలే నిదర్శనం. దేశ రాజధానిలో వాయు కాలుష్యం పెరిగిపోవటానికి పంట వ్యర్థాలను తగలబెట్టడం ప్రధాన కారణం అవుతోంది. ఢిల్లీ చుట్టు పక్కల ఉండే రాష్ట్రాల ప్రజలు పెద్ద సంఖ్యలో పంట వ్యర్థాలను తగలబెడుతూ ఉన్నారు. దాని కారణంగా ఢిల్లీలో కాలుష్యం పెరుగుతోంది. అధికారులు పోలీస్ కేసులు నమోదు చేస్తున్నా.. భారీ ్గ÷న్లు వేస్తున్నా కూడా రైతులు మారటం లేదు. పంట వ్యర్థాలను కాలుస్తూనే ఉన్నారు.

# ఎన్‌కౌంటర్లపై మావోల ఆగ్రహం

రాయపూర్:మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, ఆ పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు పలువురిని పోలీసులు క్రూరంగా హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించారంటూ మావోయిస్టు పార్టీ ఆరోపించింది. అందుకు నిరసనగా నవంబర్ 23వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట శుక్రవారం లేఖ విడుదల చేసింది. పోలీసుల క్రూర హత్యకు నిరసనగా దేశవ్యాప్తంగా బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు వివరించింది.నవంబర్ 18వ తేదీ ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అటవీ ప్రాంతం సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలకు రంప చోడవరం ఏరియా ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించి.. ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని పువ్వర్తి గ్రామానికి తరలించారు. ఈ మృతదేహాలకు హిడ్మా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఏడాది మేలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత సంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ.. జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందడంతో.. నవంబర్ 23వ తేదీ ఆదివారం భారత్ బంద్‌కు పార్టీ పిలుపునిచ్చింది. 2026, మార్చి నెలాఖారు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్రం ప్రకటించింది. మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టులు పూర్తిగా తుడిచి పెట్టుకుపోయారు. ఛత్తీస్‌గఢ్‌లో వీరి ప్రాబల్యం అధికంగా ఉంది. భద్రతా బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తోంది. వరుస ఎన్‌కౌంటర్లతో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. పలువురు మావోయిస్టులు అరెస్టయ్యారు. ఇంకొందరు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లింది. దేశంలో ఆ పార్టీ దాదాపుగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది.

# ఎపి టెన్త్ పరీక్షల తేదీలు విడుదల

**మార్చి 16వ నుంచి ఏప్రిల్ 1వ వరకు షెడ్యూల్**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ పదోతరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది. ఈమేరకు రాష్ట్ర ఎస్ఎస్‌సీ బోర్డు వివరాలను వెల్లడించింది. 2026 మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఏపీ టెన్త్ ఎగ్జామ్స్ జరుగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని ప్రకటించింది.16న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్, 23న మ్యాథ్స్, 25న భౌతికశాస్త్రం, 28న జీవశాస్త్రం, 30న సాంఘిక శాస్త్రం, 31న ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్2), ఏప్రిల్ 1న సెకెండ్ లాంగ్వేజ్ పేపర్2 పరీక్షలు జరుగుతాయని అధికారులు ప్రకటించారు. ఈ మేరకు ఏపీ ఎస్ఎస్‌సీ బోర్డు అధికారులు ఇవాళ(శుక్రవారం) ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు అధికారులు.

# ఇందిరానగర్ స్కూల్ టాప్ 3

సిద్దిపేట: సిద్దిపేట పట్టణంలోని ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. రాష్ట్రంలో టాప్ 10 స్కూల్స్‌లో ఇందిరానగర్ టాప్ 3 లో ఉందని హరీశ్‌రావు తెలిపారు. ఇంకొంచెంఫెసిలిటీస్ ఇవ్వగలిగితే ఇంకా ముందుకెళ్తారని అన్నారు. పాఠశాల అభివృద్ధికి ల్యాబ్, డైనింగ్ హాల్ కావాలని అడిగారని.. అవి నెల రోజుల్లోనే అందిస్తానని తెలిపారు. అవసరమైతే తన సొంత డబ్బులతో చేస్తానని.. లోటు మాత్రం రానియ్యనని పేర్కొన్నారు. నేను ఏది చేయాలనుకున్నా కూడా ఫస్ట్ చేయగలిగింది ఇందిరానగర్ స్కూల్‌కు మాత్రమేనని స్పష్టం చేశారు. నేనెప్పుడూ ఈ స్కూల్‌కి వచ్చినా ఒక కొత్త శక్తిగా తిరిగి వెళ్తాను.. ఇది ఒక గొప్ప భావన అని హరీష్ రావు అన్నారు. ఇంత బాగా తీర్చి దిద్దినందుకు, విద్యార్థులను ఇంత బాగా ప్రోత్సహిస్తున్నందుకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. సిద్దిపేటకు ఉపాధ్యాయులు రావాలని కొందరు అనుకుంటారు, కానీ ఇందిరానగర్ రావాలంటే చాలామంది భయపడతారని హరీశ్‌రావు అన్నారు. కానీ ఇక్కడికి వచ్చిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు అభినందనలు అని అన్నారు. ఇష్టంతో పనిచేస్తున్నారు కాబట్టి ఇంతటి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. నేను సహకారం మాత్రమే చేయగలుగుతాను.. కానీ ఆ విజయం మన ఉపాధ్యాయుల పట్టుదల, కృషి తోనే సాధ్యమని చెప్పారు. నిజంగా విద్యార్థులు, తల్లిదండ్రుల పక్షాన మా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. సిద్దిపేటలో ఫార్మసీ కాలేజ్ కట్టించామని. దానికి మన ఎగ్జిబిషన్ సొసైటీ వాళ్ల సహకరంతో నా సొంత డబ్బులతో ఆరు ఎకరాల స్థలం కొని బీ ఫార్మసీ కళాశాల కట్టించానని హరీశ్‌రావు తెలిపారు. సిద్దిపేటలో రెండు మెడికల్ కాలేజీలు, రెండు నర్సింగ్ కాలేజీలు, రెండు పారామెడికల్ కాలేజీలు, నాలుగు పాలిటెక్నిక్ కాలేజీలు, ఃౌఇ అగ్రికల్చర్ ఇలా అన్ని విద్యాలయాలు ఉన్నాయని అన్నారు. ఇక్కడ విద్యార్థులు విద్యతో పాటు జాతీయస్థాయి క్రీడల్లో రాణిస్తున్నారని తెలిపారు.

# కృష్ణా జలాల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం వైఫల్యం

అమరావతి: కృష్ణా జలాల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని మాజీ సిఎం జగన్ అన్నారు. ట్రిబ్యునల్‌లో రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా వాదనలు వినిపించాలని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను సమర్థవంతంగా వినిపించాలని పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు మాజీ సీఎం వైఎస్ జగన్ 9 పేజీలతో కూడిన లేఖ రాశారు. పొరపాటు జరిగితే ఏపీ రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, తెలంగాణ రాష్ట్రానికి కృష్ణా నదిలో 763 టీఎంసీలను కేటాయించేందుకు ట్రిబ్యునల్ అంగీకరిస్తే ఏపీకు తీవ్ర అన్యాయం జరుగుతుందని.. ఈ నేపథ్యంలో రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభుత్వం తమ వాదనలు వినిపించాలని లేఖలో జగన్ కోరారు. 'రాయలసీమ ప్రాజెక్టులపై టీడీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది.. 1996లో చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అల్మట్టి ప్రాజెక్టు ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.25 మీటర్లకు పెంచే పనులు ప్రారంభమయ్యాయి. ఆ సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిపక్షాలు, రైతులు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఆల్మట్టి ఎత్తు పెంపు వలన ఏపీ హక్కులకు ముప్పు ఏర్పడుతుంది. దీనిపై అప్పట్లో ఎన్ని ఆందోళనలు చేసినా చంద్రబాబు పట్టించుకోలేదు. ప్రజాభిప్రాయాన్ని రైతుల ఆందోళనలను ఖాతరు చేయలేదు. టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఆల్మట్టి ఎత్తు పెంపునకు అనుమతి ఇచ్చింది. అంతేకాదు 2014లో ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఏపీ హక్కులను తెలంగాణకు పూర్తిగా వదిలేసింది. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు సీఎంగా ఉన్న తరుణంలోనే రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్లిష్ట పరిస్థితిలో టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర హక్కులను సమర్థంగా కాపాడాలి. బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 512 టీఎంసీల నికర నీటిలో ఒక్క టీఎంసీ తగ్గినా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది. దీనికి చంద్రబాబు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి' అని వైఎస్ జగన్ లేఖలో రాసుకొచ్చారు.

# ఇందిరానగర్ స్కూల్ టాప్ 3

**ఇక్కడికి రావాలంటే ఎంతో ఉత్సాహం కలుగుతుంది**

**స్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన హరీష్ రావు**

సిద్దిపేట: సిద్దిపేట పట్టణంలోని ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. రాష్ట్రంలో టాప్ 10 స్కూల్స్‌లో ఇందిరానగర్ టాప్ 3 లో ఉందని హరీశ్‌రావు తెలిపారు. ఇంకొంచెంఫెసిలిటీస్ ఇవ్వగలిగితే ఇంకా ముందుకెళ్తారని అన్నారు. పాఠశాల అభివృద్ధికి ల్యాబ్, డైనింగ్ హాల్ కావాలని అడిగారని.. అవి నెల రోజుల్లోనే అందిస్తానని తెలిపారు. అవసరమైతే తన సొంత డబ్బులతో చేస్తానని.. లోటు మాత్రం రానియ్యనని పేర్కొన్నారు. నేను ఏది చేయాలనుకున్నా కూడా ఫస్ట్ చేయగలిగింది ఇందిరానగర్ స్కూల్‌కు మాత్రమేనని స్పష్టం చేశారు. నేనెప్పుడూ ఈ స్కూల్‌కి వచ్చినా ఒక కొత్త శక్తిగా తిరిగి వెళ్తాను.. ఇది ఒక గొప్ప భావన అని హరీష్ రావు అన్నారు. ఇంత బాగా తీర్చి దిద్దినందుకు, విద్యార్థులను ఇంత బాగా ప్రోత్సహిస్తున్నందుకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. సిద్దిపేటకు ఉపాధ్యాయులు రావాలని కొందరు అనుకుంటారు, కానీ ఇందిరానగర్ రావాలంటే చాలామంది భయపడతారని హరీశ్‌రావు అన్నారు. కానీ ఇక్కడికి వచ్చిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు అభినందనలు అని అన్నారు. ఇష్టంతో పనిచేస్తున్నారు కాబట్టి ఇంతటి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. నేను సహకారం మాత్రమే చేయగలుగుతాను.. కానీ ఆ విజయం మన ఉపాధ్యాయుల పట్టుదల, కృషి తోనే సాధ్యమని చెప్పారు. నిజంగా విద్యార్థులు, తల్లిదండ్రుల పక్షాన మా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. సిద్దిపేటలో ఫార్మసీ కాలేజ్ కట్టించామని. దానికి మన ఎగ్జిబిషన్ సొసైటీ వాళ్ల సహకరంతో నా సొంత డబ్బులతో ఆరు ఎకరాల స్థలం కొని బీ ఫార్మసీ కళాశాల కట్టించానని హరీశ్‌రావు తెలిపారు. సిద్దిపేటలో రెండు మెడికల్ కాలేజీలు, రెండు నర్సింగ్ కాలేజీలు, రెండు పారామెడికల్ కాలేజీలు, నాలుగు పాలిటెక్నిక్ కాలేజీలు, ఃౌఇ అగ్రికల్చర్ ఇలా అన్ని విద్యాలయాలు ఉన్నాయని అన్నారు. ఇక్కడ విద్యార్థులు విద్యతో పాటు జాతీయస్థాయి క్రీడల్లో రాణిస్తున్నారని తెలిపారు. జి.ఖ.ఊ. ౌ ఇందిరానగర్ నుంచి మహమ్మద్ అనాస్ నేషనల్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో కెప్టెన్‌గా ఉండటం చాలా గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతి మ్యాచ్‌లో రన్నర్ అయ్యాడని.. ప్రతి మ్యాచ్‌లో గోల్ కొట్టి ప్రతిష్ట పెంచాడని. మన స్కూల్ విద్యార్థి ఇంద్రానగర్ విద్యార్థి అని అన్నారు. ఈ సంవత్సరం స్కాలర్‌షిప్‌లో మొత్తం 45 మందికి సీట్లు వస్తే.. సిద్దిపేట నుంచి కేవలం ఇందిరానగర్ నుంచే 16 మందికి సీట్లు వచ్చాయన్నారు. అంటే దాని ముందు టీచర్ మరియు విద్యార్థుల డెడికేషన్ ఉందని తెలిపారు. ఆటో డ్రైవర్ పిల్లలు, ఆటో కార్మికుల పిల్లలు, కూలీల పిల్లలు టాప్‌లో ఉండటం మనకు గర్వకారణమని చెప్పారు. 260 మంది టెన్త్ స్టూడెంట్స్ ఉన్నారని అన్నారు. ఈ సంవత్సరం కూడా 600 మార్కుల్లో 550 పైగా సాధించిన వారు 16 మంది ఉన్నారని.. 550 మార్కులకు పైగా ఎంతమంది తెచ్చుకుంటే అందరికీ నేను క్యాష్ ప్రైజ్ ఇస్తానని ప్రకటించారు. క్యాష్ ప్రైజ్ తో పాటు సిల్వర్ మెడల్ ఇస్తానని తెలిపారు. టీవీలు చూడొద్దు, ఫోన్ వాడొద్దు, ఫంక్షన్స్‌కి వెళ్లొద్దని.. చదువులో ఏకాగ్రత సాధించి భవిష్యత్తుకి అడుగులు వేయండని సూచించారు. త్వరలోనే మీ అమ్మానాన్నలకు ఉత్తరం రాస్తానని అన్నారు. ముఖ్యమంత్రి ఆఫీస్ నుంచి కూడా రికమండేషన్స్ రావడం ఇదే ఇందిరానగర్ స్కూల్ గొప్పదనమని అన్నారు. భవిష్యత్ లో ఇంకా ఏమి కావాలన్నా నేను అన్ని విధాలా అండగా ఉంటానని తెలిపారు. ఎవరైతే మంచిగా చదువుకుంటారో, ఎవరైతే స్కూల్‌కి సెలవులు పెట్టకుండా రెగ్యులర్‌గా వస్తారో వారికి ప్రత్యేకంగా ఒక బస్సు పెడతానని తెలిపారు. అందులో నుంచి కొందరిని అసెంబ్లీకి తీసుకెళ్లి చూపిస్తానని చెప్పారు.

# హమాస్ తరహాలో దాడులు..ఆయుధాల సమీకరణ

న్యూఢిల్లీ: ఢిల్లీ పేలుడు ఘటనపై అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా అరెస్టయిన టెర్రర్ వైద్యులను విచారిస్తున్నారు. ఈ విచారణలో వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కుట్రలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడి తరహాలో ఢిల్లీలోని రద్దీ ప్రదేశాల్లో దాడులకు కుట్ర పన్నినట్లు తేలిన విషయం తెలిసిందే. తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. హమాస్ తరహాలోనే ఆయుధాలను దాచేందుకు ఈ వైట్ కాలర్ ఉగ్ర ముఠా ఆసుపత్రులను ఎంచుకున్నట్లు తేలింది. ఇజ్రాయెల్‌తో యుద్ధం సమయంలో గాజాలోని పలు ఆసుపత్రుల కింద హమాస్ స్థావరాలు బయటపడిన సంగతి తెలిసిందే. పెద్ద ఎత్తున పేలుడు పదర్థాలు, ఆయుధాలను ఆసుపత్రుల కింద డంప్ చేసినట్లుగా ఐడీఎఫ్ గుర్తించింది. అదే తరహాలో జమ్ము ఆసుపత్రుల కింద ఆయుధ డంప్‌ను ఏర్పాటు చేసేందుకు వైట్ కాలర్ టెర్రర్ కుట్ర పన్నినట్లు అధికారులు గుర్తించారు. ఢిల్లీ పేలుడు, ఫరీదాబాద్ ఉగ్ర మాడ్యూల్‌తో సంబంధం ఉన్న వైద్యులు మొహమ్మద్ షకీల్, అదిల్ అహ్మద్ రాథర్, షాహీన్ సయీద్‌ను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్న విషయం తెలిసిందే. వీరిలో షకీల్, షాహీన్ ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. ఇక అహ్మద్ రాథర్ మాత్రం జమ్ము కశ్మీర్ అనంత్‌నాగ్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉద్యోగి. అతడిని విచారించగా ఈ ఆయుధ డంప్ కుట్ర విషయం బయటపడింది. విదేశాల నుంచి ఇంపోర్ట్ చేసుకున్న ఆయుధాలను దాచేందుకు అనంత్‌నాగ్, శ్రీనగర్, బారాముల్లా, బుద్గాం, నౌగమ్‌లోని ఆసుపత్రులను ఈ ఉగ్ర మాడ్యూల్ పరిశీలించినట్లు దర్యాప్తులో తేలినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. మరోవైపు ఈ కేసు దర్యాప్తులో హమాస్ తరహాలో డ్రోన్లతో దాడులకు కుట్ర పన్నినట్లు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఎర్ర కోట వద్ద ఈ నెల 10న ఆత్మాహుతి దాడికి ముందు ఈ ఉగ్ర ముఠా భారీ ఆయుధాలతో కూడిన డ్రోన్లతో రద్దీ ప్రదేశాల్లో దాడులు చేయాలని ప్రణాళిక రచించింది. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడి తరహాలో దాడులకు పాల్పడాలని వీరు ప్రయత్నించారు. సూసైడ్ బాంబర్, డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో కలిసి పని చేసిన జసిర్ బిలాల్ వానీ వురపు డానిష్ ఈ భయానక వివరాలను వెల్లడించాడు. ఇతనిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బృందం శ్రీనగర్‌లో అరెస్ట్ చేసింది.

## 23 న విద్యాదాత శ్రీ గోరంట్ల వెంకన్న 78వ వర్ధంతి

**గుంటూరు నవంబర్ 21:**




సంస్కృత భాషా పోషకులు, ఆయుర్వేద వైద్యాభిమానులు, మహాదాత కీర్తిశేషులు గోరంట్ల వెంకన్న 78వ వర్ధంతి మహోత్సవాలను ఈనెల 23 వ తేదీ ఆదివారం ప్రకాశం జిల్లా నాగలుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామ శ్రీ గోరంట్ల వెంకన్న కళాశాల ప్రాంగణంలో వైభవోపేతంగా నిర్వహించబోతున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపక ధర్మకర్త గోరంట్ల పెద్ద వీరయ్య, ఈవో వి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రామచంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ (1972 - 2022) విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరుగుతుందని కళాశాల విద్యార్థి సంస్థ పూర్వ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు తెలిపారు. 1972 -73 నుంచి 1981- 82 వరకు భాషా ప్రవీణ, విద్యా ప్రవీణ, అప్పటి నుంచి బిఏ ఓఎల్ తెలుగు, సంస్కృత కోర్సులలో డిగ్రీ పూర్తిచేసిన వేలాదిమంది విద్యార్థులు దేశం నలుమూలా సంస్కృతాంధ్ర పండితులుగా ఉన్నత హోదాలలో ఎంతగానో రాణిస్తున్నారని నిమ్మ రాజు తెలిపారు. ఇదే సందర్భంగా 2024 మెగా డీఎస్సీలో ఉపాధ్యాయులుగా నియమితులైన పూర్వ విద్యార్థులకు చిరు సత్కారం, పూర్వ విద్యార్థి నారాయణ బాలసుబ్రహ్మణ్యంచే అష్టావధానం, పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు జరుగుతాయని నిమ్మరాజు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గ్రామాలలో పకడ్బందీగా విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలి

**వార్షిక తనిఖీల్లో భాగంగా తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్**



శుక్రవారం రోజున వార్షిక తనిఖీల్లో భాగంగా తంగళ్ళ పల్లి పోలీస్ స్టేషన్ తనిఖీకిలో భాగంగా స్టేషన్ పరిసరాలను , వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాల వివరాలు,స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేసి,స్టేషన్ భౌగోళిక మ్యాప్ పరిశీలించి క్రైం హాట్స్పాట్స్ అడిగి తెలుసుకున్నారు అనంతరం పెండింగ్ కేసులు,కోర్టు కేసులు ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు క్షుణ్ణంగా రివ్యూ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసి స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని,ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పెట్రోలింగ్ సమయంలో సిబ్బంది, అధికారులు తనిఖీ చేస్తూ వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ ఓపెన్ చేయాలని ఆదేశించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుండే తగిన కార్యాచరణ ప్రారంభించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు.స్టేషన్ పరిధిలో క్రిటికల్, నాన్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్ పకడ్బందీగా అమలు చేస్తూ శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు యువతకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా కఠినతరం చేస్తునే వాటి వలన కలుగు అనర్థాలపై, సైబర్ నేరాల నియంత్రణ పై చైతన్య పరచాలని,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని ప్రతి రోజు విస్తృతంగా వాహన తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలన్నారు.
ఎస్పీ వెంట సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి, ఎస్ఐ ఉపేందర్, సిబ్బంది ఉన్నారు.

## గిరిజన రైతులకు ఉచితంగా శెనగలు పంపిణి



**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

కొత్తపల్లి: కొత్తపల్లి మండలం గిరిజన రైతులకు గిరిజన ఉప ప్రణాళిక కింద ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నంద్యాల వారిచే శనగలు ఉచిత పంపిణీ.ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నంద్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ మంజునాథ్, డాక్టర్ నీలిమ మాట్లాడుతూ %చీదీవ+% 776, శనగరకాన్ని ప్రథమ శ్రేణి ప్రదర్శన కోసం గిరిజన ఉప ప్రణాళిక కింద 40 కేజీల విత్తనాన్ని గిరిజన రైతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది అని తెలియచేసారు.
?? మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు మేలేన రకాలను ఎంచుకోవాలని, శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు రైతులకీ అనుగుణంగా కొత్త రకాలను అందిస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మంజునాథ్,డాక్టర్ నీలిమ, మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం, మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, నారపు రెడ్డి, PACS చైర్మన్ నాగేశ్వరరావు, క్లస్టర్ కన్వీనర్ అమర్నాథ్, నారాయణ, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ కె. హేమావతి పంచాయతీ శాఖ అధికారులు మరియు

**సిబ్బందితో సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేశారు**



**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధన మేరకు జిల్లాలో గల 508 గ్రామపంచాయతీలు, 4508 వార్డులలో రిజర్వేషన్ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల కొరకు 2011 సెన్సెస్ మరియు బీసీ రిజర్వేషన్ల కొరకు %ాజుజుజుూజ% 2024 ప్రకారం మొత్తం 50% ఉంచకుండా రిజర్వేషన్ ప్రక్రియ ఆయా డివిజన్ల ఆర్డీవోల నేతృత్వంలో చేపట్టాలని అన్నారు. గ్రామ వార్డు సభ్యుల రిజర్వేషన్ %ాజుజుజుూజ% ప్రకారం చేపట్టాలని సూచించారు.
ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రమేష్, డిపిఓ విజయ్ కుమార్, సిద్దిపేట గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని మరియు పచ్చదనాన్ని పెంపోందించడం కార్యక్రమం

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




కొత్తపల్లి మండలం నందికొండ గ్రామంలో ఈరోజున పర్యావరణాన్ని పరిరక్షించడం మరియు పచ్చదనాన్ని పెంపొందించడం ఒక్క రోజు శిక్షణా కార్యక్రమములో భాగంగా ఎంపిక చేయబడిన నందికుంట గ్రామములో గ్రామ సర్పంచ్, MPTC సభ్యులు మరియు గ్రామ నాయకుల ఆధ్వర్యములో మండలము నందలి అందరూ గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు 44 మంది పరిశుభ్రమైన గ్రామంగా చేయుటకు పారిశుధ్య కార్యక్రమము నిర్వహించడం జరిగినది.
ఈ కార్యక్రమములో భాగంగా 44 మంది గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డులు గ్రామము మొత్తము తిరిగి ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి అన్ని వీధులు పరిశుభ్రం చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో DDO, Atmakuru శ్రీమతి అన్వర బేగం గారు, %MPDO%, కొత్తపల్లి శ్రీమతి కె. దాసరి మేరి గారు, %Deputy MPDO% శ్రీ కె. సుబ్బారావు గారు, కొత్తపల్లి మండల %MRC% శ్రీ యస్. గౌరి శంకర్ నారాయణ ఆచారి గారు, మండలము నందలి అందరూ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మరియు మండలము నందలి %CRP% లు పాల్గొనడం జరిగినది.

## ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో సాయిరాం ఆభినందనలు

**టిడిపి అరకు పార్లమెంటు కోశాధికారి వంతల నాగేశ్వరావు స్వగృహంలో సన్మానం**

**/అరకులోయ ఉదయం న్యూస్/**



రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు నియమితులైన కిల్లో సాయిరాం కు తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరావు శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డుంబ్రిగూడమండలం కించుమండ లోని వి.నాగేశ్వరావులి స్వగృహం నందు సాలువతో సన్మానించి తన సంతోషాన్ని పంచుకున్నారు. గిరిజనుల చట్టాలు హక్కుల కోసం ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం ఆదివాసీల తరఫున నిష్పక్షపాతంగా సేవలు అందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్ శెట్టి లక్ష్మణుడు రైతు సంఘ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కూడా భూషణం , చిన్నలబుడు పంచాయితీ మాజీ సర్పంచ్ పంతుల పూర్ణ కించమండ మాజీ ఎంపిటిసి సాకిరి అర్జున్ మండల కన్వీనర్ సాకేరి గోవింద్ పీసా కమిటీ అధ్యక్షులు కొర్ర హుస్సేన్ కించమండ గ్రామ కమిటీ అధ్యక్షుడు అరకు బారికు నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## నక్సల్స్ ఏరివేతే కాదు... గిరిజనుల అభివృద్ధి ముఖ్యం !

కార్పొరేట్ల కన్ను అటవీ ప్రాంతాలపైన, కొండల కింద ఉన్న గనుల పైన పడటంతో గిరిజనులను అక్కడి నుండి వెళ్లగొట్టడానికి వివిధ పేర్లతో కుట్రలు జరుగుతున్నాయన్నది లెఫ్ట్ పార్టీల వాదనగా ఉంది. ఇది ఎంత వరకు నిజయమో తెలియాలి. ఇదే నిజమైతే దీనికి ప్రజాస్వామ్య పద్దతిలో లెఫ్ట్ నేతలు కూడా పోరాటం చేపట్టాలి. ప్రజలను సమీకరించాలి. అడవులను నాశనం చేసేవారు ఎంతటి వారైనా నిలదీయాల్సిందే. అటవీ హక్కులను తిరస్కరిస్తున్నట్లుగా గుర్తిస్తే అందుకు ప్రజా ఉద్యమాలను నిర్వహించాలి. గిరిజనులతో నామమాత్రంగా కూడా చర్చించకుండానే పలు ప్రాజెక్టులను వారి నివాస ప్రాంతాల్లో చేపడుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. చట్ట ప్రకారం తప్పనిసరైన గ్రామసభలనుసైతం దాటవేస్తున్నారు. ఈ తరహా సర్కారీ దమనకాండపై అసంతృప్తిని, నిరసనను వ్యక్తం చేయడానికి కూడా అవకాశం ఇవ్వకుండా ఉక్కుపాదం మోపుతున్నారని అంటున్నారు. లెఫ్ట్ పార్టీలకు ఉద్యమాలు, పోరాటాలు కొత్త కాదు. ఇవే నిజమైతే ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిందే. కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగానే తీవ్ర నిర్బంధ చర్యల ద్వారా మావోయిస్టులపై పై చేయి సాధించవచ్చు. కానీ, అణచివేతకు గురవుతున్న ప్రజానీకపు జీవన పరిస్థితుల్లో మార్పు రాకుంటే వారిలోని అసంతృప్తి మరోరూపం తీసుకోవచ్చు. ఇది ఒక సామాజిక ఆర్థిక సమస్య. క్షేత్రస్థాయిలో అసమానతలు రూపుమాపడమే దీనికి పరిష్కారం కావాలి. అలాగే గిరిజనులను పాలనలో భాగస్వాములను చేయాలి. వారి నివాస ప్రాంతాల్లో అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో నిర్ణయాధికారం వారిదే కావాలి. విద్య, వైద్య సౌకర్యాలతో పాటు, ఉపాధిని పెద్ద ఎత్తున కల్పించాలి. దీంతో అడవుల్లో అన్నల అవసరం రాకపోవచ్చు. మావోయిస్టుల పేరుతోనో, వారి సానుభూతిపరుల పేరుతోనో గిరిజనులపై పోలీసుల వేధింపులను, నిర్బంధాన్ని తక్షణం నిలిపివేయాలి. ఇకపోత నక్సల్స్ ఏరివేత వెనక ఇదే పరమార్థం అని అంటున్నారు. నక్సల్స్ ఏరివేతతో అటవీ సంపద వినాశనాన్ని ముడిపెట్టరాదు. ఇవి రెండు కూడా వేర్వేరు అంశాలు. అందువల్ల మావోయిస్టులు ఏరివేతను అడవుల సంరక్షణతో పోల్చరాదు. అడవులను కార్పోరేట్లకు కట్టిపెడుతున్నారని ఖచ్చితమైన సమచారం ఉంటే ఎవ్వరైనా పోరాడవచ్చు. ఇకపోతే లొంగిపోవడానికి వచ్చిన నక్సల్స్ నేత హిడ్మాను, ఆన భార్య, ఇతర అనుచరులను మట్టుపెట్టారని, క్రెడిట్ దక్కించు కోవడానికే పోలీసులు ఈ పనిచేశారని వస్తున్న వార్తలపై పోలీసులే నిజాలు వెల్లడిస్తారని అనుకుంటే పొరపాటే. ఎందుకంటే ఖాకీ దుస్తులు వేసుకున్న తరవాత వారికి మానవత్వం అన్నది ఉండదు. నక్సలైట్ ఉద్యమంలో ఎందరో పోలీసులు అసువులు బాసారు. ఎందరో క్రూరంగా హత్యకు గురయ్యారు. మందుపాతరలకు బలయ్యారు. ఇవన్నీ వారు తప్పకుండా పరిగణలోకి తీసుకుంటారు. దీనికితోడు ప్రభుత్వం వారికి టార్గెట్లు విధించింది. అందువల్ల చిక్కిన అవకాశాన్ని వదులుకోరు. అందులోనూ నక్సల్స్ విషయంలో అస్సలు ఉండదు. మనం ఇక్కడ రెండు వైపులా ఆలోచన చేయాలి. నక్సల్స్ కూడా తమ ఉద్యమంలో కిరాతకంగా వ్యవహరించారు. చంపడంలో ఆరితేరారు. ఖతం చేయడమే వారి ఉద్యమంగా సాగింది. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. మొత్తంగా నక్సల్స్ ఉద్యమంలో రెండువైపులా ప్రాణనష్టం జరిగింది. అమాయకులను ఎందరినో వారు పొట్టన పెట్టుకున్నారు. నేతలను బలితీసుకున్నారు. దీంతో వారు సాధించిందేమీ లేకపోగా, ఉద్యమం వల్ల దేశానికి తీవ్ర నష్టమే జరిగింది. అందుకే హిడ్మా లొంగిపోవడానికి వచ్చినా పట్టుకుని కాల్చేశారని అంటున్నారు. పోలీసులు అవకాశం కోసం చూస్తారు. అదను చూసి దెబ్బ తీస్తారు. ఇదంతా ఎలా ఉన్నా ఇరువైపులా హింస సరికాదు. నక్సల్స్ కూడా ప్రజల పక్షాన పోరాడడం మాని కేవలం అడవుల్లోనే ఉంటూ హింసాత్మక ఘటనలతో భీతావాహ పరిస్థితులను సృష్టించారు. నిజంగానే
ఇప్పటికైనా నక్సల్స్ ఉంటే వారంతా జనజీవన స్రవంతిలోకి రావాలి. ప్రజల పక్షాన సమస్యలపై పోరాడాలి.
ఇకపోతే అసలు ఆపరేషన్ కగార్ చేపట్టిందే హిడ్మా కోసమని, ఆయన కోసం డెడ్‌లైన్ కూడా పెట్టారని, ఆ గడువులోపలే పనిపూర్తయిందని మీడియాలో వస్తున్న కథనాలను చూస్తూనే ఉన్నాం. కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కూడా పదేపదే మార్చి అంటూ టార్గెట్ పెడుతూనే ఉన్నారు. అందుకే తాజా రెండు ఎన్‌కౌంటర్లతో ఏం జరిగిందో అర్థం చేసుకోవచ్చు. భయోత్పాతం సృష్టించడమే లక్ష్యంగా జరిగే పోలీసు కనుసన్నల్లో జరిగే ఈ తరహా సంఘటనలు ఎంతమాత్రం సమర్థనీయం కాదని కొందరు అంటున్నారు. నక్స్లకు మద్దతుగా నిలిచిన వారికి ఇది మారణహోమంగానే ఉంటుంది. అదే సందర్భంలో రాజకీయ నేతలను, పోలీసులను నక్సల్స్ అత్యంత కిరాతకంగా హత్య చేసిన పలు సందర్భాల్లో ఇప్పుడు విమర్శలు చేస్తున్నవారు ఏనాడూ స్పందించలేదు. నక్సల్స్‌కు భయపడి వీరంతా మిన్నకున్నారు. నిజానికి ఇటువంటి అప్రజాస్వామిక, హింసాత్మక విధానాలను ఎవరు అవలంబించినా ఖండించాల్సిందే. ఇకపోతే మరో నక్సల్ నాయకుడు తిప్పిరి తిరుపతి పోలీసుల అదుపులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే నిజమైతే పోలీసులు అదుపులోకి తీసుకున్న వారందరినీ తక్షణం న్యాయస్థానాల ముందు హాజరుపర్చాలి. ఇకపోతే రెండు రోజులుగా రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా వరుసగా జరుగుతున్న మావోయిస్టుల ఎన్‌కౌంటర్లు, అరెస్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక కుదుపు కుదిపాయి. ఎందుకంటే ఇటీవలి కాలంలో ఎపిలో నక్సల్స్‌ఉన్న జాడలేదు. అందుకే ఈ ఎన్‌కౌంటర్లపై సహజంగానే అనుమానాలు రవాడం సహజం. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీప్రాంతంలో మంగళవారం ఉదయం జరిగిన పోలీసు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా, ఆయన భార్య రాజక్కతో సహా ఆరుగురు మరణించారు. ఈ సంఘటన రేపిన కలకలం చల్లారకముందే, 24 గంటలలోపే బుధవారం ఉదయం దాదాపు అదే ప్రాంతంలో జరిగిన మరో ఘటనలో ఏడుగురు మావో యిస్టులు ప్రాణాలు నేలకొరిగారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వమే మావోయిస్టుల నిర్మూలన కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆయుధాలతో సహా బేషరతుగా లొంగిపోవడం తప్ప మరో మార్గంలేదని సాక్షాత్తు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పదేపదే ప్రకటించారు. ఆ హెచ్చరికల నేపథ్యంలోనే ఇవన్నీ సాగుతున్నాయని భావించాల్సిందే.

# గవర్నర్లకు గడువు ఉండాల్సిందే

**అవసరమైతే రాజ్యాంగ సవరణ చేయాలి**

**సుప్రీం తీర్పుపై తమిళనాడు సిఎం స్టాలన్ వ్యాఖ్య**

చెన్నైశాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి,గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని సుప్రీం కోర్టు స్పష్టం చేయడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. బిల్లులపై నిర్ణయం తీసుకునేలా గవర్నర్లకు గడువు విధించే విధంగా రాజ్యాంగంలో సవరణలు తెచ్చేవరకు తమ పోరాటం ఆపబోమని వెల్లడించారు.
ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన అభిప్రాయం.. ఏప్రిల్ 8 నాటి తీర్పును (తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్) ప్రభావితం చేయలేదు. వాస్తవానికి ఎన్నికైన ప్రభుత్వం డ్రైవర్ సీటులో ఉండాలని, రాష్ట్రంలో రెండు పాలక వర్గాలు ఉండకూడదని సుప్రీం తీర్పు పునరుద్ఘాటించింది. బిల్లులను పక్కన పడేసేలా వీటో అధికారం చూపే అవకాశం గవర్నర్లకు ఉండదు. బిల్లులను నిలిపివేసే అధికారం వారికి లేదు. రాష్ట్ర హక్కులు, సమాఖ్యవాదం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్టాలిన్ స్పష్టం చేశారు.
తమిళనాడు
గవర్నర్ బిల్లులను నిరవధికంగా నిలిపివేయడాన్ని సవాల్‌చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం ఏప్రిల్ 8న నిర్ణయం వెలువరించింది. ఆ తీర్పు రాష్ట్రపతి, గవర్నర్ అధికారాల్లో జోక్యం చేసుకున్నట్లుగా ఉండటంతో మే 13న ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము 14 ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. ఈ నేపథ్యంలోనే సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం గురువారం కీలక తీర్పు వెలువరించింది. బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు
న్యాయస్థానాలు
గడువు
విధించలేవని రాజ్యాంగ ధర్మాసనం తెలిపింది. అయితే తమ వద్దకు వచ్చిన బిల్లులను గవర్నర్లు అకారణంగా, నిరవధికంగా నిలిపివేయడం తగదని, సహేతుక సమయంలోగా నిర్ణయం తీసుకోవాలని సూచించింది. అందుకు రాజ్యాంగ సవరణ అవసరమని ఇప్పుడు సిఎం స్టాలిన్ అభిప్రాయపడ్డారు.

## రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కు తిరుమలలో ఘన సత్కారం..

తిరుమల: నవంబర్ 21, ఉదయం న్యూస్ ప్రతినిధి.



భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము శుక్రవారం శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ఈవో అనిల్ కుమార్ సింగల్ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి సాధారణంగా ఆహ్వానించి అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఇస్తి కపాల్ స్వాగతం పలికారు. ధ్వజ స్తంభానికి నమస్కరించిన అనంతరం రాష్ట్రపతి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆమె వెంట రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉన్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో రాష్ట్రపతికి వేద శీర్వచనం చేశారు. టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు శ్రీ వెంకటేశ్వర స్వామి సతీ సమేతంగా ఉన్న చిత్రపటాన్ని అందజేశారు. అలాగే టీటీడీ 2026 క్యాలెండర్ డైరీలను రాష్ట్రపతికి అందజేశారు. ఆలయ అధికారులు వేద పండితులు సాంప్రదాయ దుస్తుల్లో రాష్ట్రపతికి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు వేద పండితులు భద్రతా సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్పీ సుబ్బరాయుడు ఇతర జిల్లా అధికారులు కూడా పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు..

విద్యార్థిని విద్యార్థులకు దిశా నిర్దేశం...బిఎంఎస్ జిల్లా కార్యదర్శి వెంకటాద్రి యాదవ్..

రేణిగుంట: నవంబర్ 21,ఉదయం న్యూస్ ప్రతినిధి



గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని బి ఎం ఎస్ తిరుపతి జిల్లా కార్యదర్శి వెంకటాద్రి యాదవ్ పేర్కొన్నారు. గురువారం రేణిగుంట పట్టణం లోని గ్రంథాలయం నందు జరిగిన 58 వ గ్రంథాలయం వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా ఎంఈఓ రంగనాథన్ విచ్చేశారు. లైబ్రరియన్ నాగరాణి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 58 వ గ్రంథాలయ వారోత్సవాలముగింపు కార్యక్రమం లో వెంకటాద్రి యాదవ్ మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 20 వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరిగాయన్నారు. ఇందులో స్వాతంత్ర పోరాటంపై స్వాతంత్ర సమరయోధుల ప్రసంగాలు, పుస్తక పఠనం, మాదకద్రవ్యాలపై అవగాహన, విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారన్నారు. అలాగే విద్యార్థులకు నిర్వహించిన పరుగు పందెం, మ్యూజికల్ షేర్స్, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఎంఈఓ చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు.విద్యార్థులు గ్రంథాలయంలో ఉన్నటువంటి పుస్తకాలను ప్రతిరోజు చదవడం ద్వారా విజ్ఞానము పెంపొందుతుందన్నారు. అందువల్ల విద్యార్థులు పుస్తకాలను తప్పనిసరిగా చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరా మహిళా చీరలు అందిస్తాం

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్





అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలు అందజేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.చందుర్తి మండలంలోని మల్యాల గ్రామంలో "మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి " పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు.ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని, జిల్లాలో చీరలు పంపిణీ మొట్టమొదట మల్యాల గ్రామం ఎంపిక చేసుకున్నామని తెలిపారు ఆకాశంలో సగం మహిళలు కాబట్టి ఆకాశంలో ఉన్న నీలి రంగు చీరలు సెలక్ట్ చేశామని, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో లక్ష 45 వేల మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు
దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు. స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, జిల్లాలో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, చందుర్తి మండలంలోని స్వశక్తి మహిళలు ముందుకు వస్తే వారికి రైస్ మిల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మల్యాల గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న బ్యాంకు మంజూరు చేశామని తెలిపారు.చందుర్తి- మోత్కురావుపేట రోడ్డు నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

## పోలీసింగ్‌కు సాంకేతిక బలం పీర్లగుట్టపై కమ్యూనికేషన్ రిపీటర్ భవన నిర్మాణానికి శ్రీకారం.వనపర్తిశాసనసభ్యులుతూడి మెఘారెడ్డి.

ఉదయం న్యూస్ వనపర్తి.



కమ్యూనికేషన్ నెట్‌వర్క్ మరింత బలోపేతం ఆధునిక పోలీసింగ్‌కు పీర్లగుట్ట నుంచి సాంకేతిక శక్తి.తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా రూ.72 లక్షల నిధులతో నిర్మాణం. పోలీసు కమ్యూనికేషన్ నెట్‌వర్క్ బలోపేతానికి కీలకమైన ప్రాజెక్ట్.వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ చేతుల మీదుగా భూమిపూజ.పోలీసింగ్‌ను సాంకేతికంగా మరింత మెరుగుపరచడానికి వనపర్తి జిల్లాలో మరో ముఖ్యమైన అడుగు పడింది. తెలంగాణ పోలీస్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ నిధులతో రూ.72 లక్షల వ్యయంతో నిర్మించనున్న
"పోలీస్ కమ్యూనికేషన్ రిపీటర్ నూతన భవనం" భూమిపూజ కార్యక్రమం శుక్రవారం ఉదయం పీర్లగుట్టలో నిర్వహించిన జిల్లా పోలీసుశాఖ ఈ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఐఏఎస్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్ ముఖ్య అతిథులుగా పాల్గొని కలిసి శంకుస్థాపన చేశారు.పోలీసు కమ్యూనికేషన్ అనేది శాంతి భద్రతల పరిరక్షణలో అత్యంత కీలకమైన విభాగమని అధికారులు వివరించారు. జిల్లాలోని పలు దూరప్రాంతాలు, అటవీ ప్రాంతాలలో సిగ్నల్ సమస్యలను అధిగమించడానికి మరియు అత్యవసర పరిస్థితుల్లో కమ్యూనికేషన్ స్పష్టతను పెంచడానికి ఈ రిపీటర్ భవనం అత్యంత మద్దతునిస్తుందని ఎస్పీ తెలిపారు.టెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అత్యాధునిక సాంకేతికతతో రూపొందిస్తున్న ఈ భవనం పూర్తి స్థాయి రేడియో కమ్యూనికేషన్ కవరేజ్ మెరుగుపరచి, పోలీసులు స్పందించే వేగాన్ని గణనీయంగా పెంచుతుందని అధికారులు పేర్కొన్నారు.

# పరిపాలనను ప్రజల చెంతకు తెచ్చిన ఘనత కె.సి.ఆర్ .





ఉదయం న్యూస్ వనపర్తి.

ముందు చూపుతో ఉత్పత్తులు,జీవనోపాధి పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు కె.సి.ఆర్ తెలంగాణ సాధించిన తర్వాత ప్రణాళిక బద్దంగా రాష్ట్ర అభివృద్ధి సాధించారని రైతాంగానికి సాగునీరు ,,ఉచిత కరెంట్,పెట్టుబడి పాలమూరు రంగారెడ్డినీ పాడవు పెట్టింది కాంగ్రెస్. 32వేల కోట్లు ఖర్చు పెట్టీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కె.సి.ఆర్ గారు 90శాతం పూర్తి చేశారని కేవలం 1000కోట్లు ఖర్చు పెడితే ప్రాజెక్ట్ పూర్తి అయి 12లక్షల ఎకరాలకు నీళ్లు అందించవచ్చని కానీ కాంగ్రెస్ పార్టీకి పాలమూరు పచ్చబడడం ఇష్టం లేక పడావు పెట్టారని నిరంజన్ రెడ్డి ఆరోపించారు.పరిపాలన సౌలభ్యం కోసం మండలాల ఏర్పాటు. ఉమ్మడి గోపాల్ పేట మండలములో పరిపాలన ప్రజల చెంతకు రావాలని రెవెల్లి,ఏద్దుల మండలాలు ఏర్పాటు చేశానని,ఆంజనేయుని గుడిలోని గ్రామము లేనట్లుగానే మన అభివృద్ధి పథకం తెలీని గ్రామము కూడా లేదని పునరుద్ఘాటించారు. పంచాయతీ ఎనికలకోసం మహిళలకు చీరలు అని కాంగ్రెస్ కపట నాటకం ఆడుతోందని ప్రజలు అప్రమత్తంగా ఉండి బి.ఆర్.ఎస్ పార్టీకి అండగా ఉండి స్థానిక సంస్థలలో గెలిపించాలని అన్నారు. నాయకులు కష్టపడి పని చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పట్ల స్పందించే నాయకులకు పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని అందుకే ప్రజల సమస్యలు తెలుసుకొని అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు కష్టపడి పనిచేస్తే బి.ఆర్.ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు.

ఈ సమావేశములో నాగం.తిరుపతి రెడ్డి,జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,మాజీ జెడ్.పి.టి.సి.భీమన్న,మాజీ ఎం.పి.పి సేనాపతి,మాజీ వైస్ ఎం.పి.పి మధుసూదన్ రెడ్డి,శివరామి రెడ్డి,ఖాజా,శ్రీనివాస్ రెడ్డి,పాపులు,జగదీష్,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా తాగునీటి ట్యాంక్

పత్తికొండ నూర్ :(ఉదయం న్యూస్)



ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఉండకూడదని ప్రతి గ్రామంలో ప్రభుత్వం తాగునీటి ట్యాంక్ తదితరాలను ఏర్పా టు చేస్తోంది. వీటి నిర్వాహణ కోసం పంచాయతీ అధికారులతో పాటు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను నియమించింది. అయితే గతంలో నీటి ట్యాంక్‌లు, చిన్నపాటి మరమ్మతులను అధికారులు పట్టించుకోకుండా అలాగే వదిలేస్తున్నారు.
పత్తికొండ మండలం చందోలి గ్రామంలో ఆర్డిటి కాలనీ దగ్గర 100 జనాభా ఉంది. తాగునీటి అవసరాలు తీర్చేం దుకు గతంలో ఏర్పాటు చేసిన నీటి పథకం మూలన చేరి ముళ్ల పొదల్లో కలిసిపోయింది. నిర్వ హణ లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. ఈ పథకం ఉందన్న విషయాన్నే స్థానికులు మరచి పోయారు. మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మరమ్మత్తులు చేస్తారో లేదో వేచి చూడాల్సిందే మరిట్యాంక్‌లను వినియోగంలోకి తెస్తాం- విష్ణువర్ధన్ రెడ్డి, జేఈ, ఆర్‌డబ్ల్యూఎస్గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న వివిధ రకాల ట్యాంక్‌లకు చిన్నపాటి మరమ్మతులు చేయిస్తాం. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచలతో చర్చించి, వాటిని వినియోగంలోకి తీసుకొచ్చేందుకు కృషిచేస్తాం

## డిగ్రీ బాలికల వసతి గృహం వార్డెన్ పై చర్యలు తీసుకోండి

ఆత్మకూర్ ఉదయం న్యూస్ ప్రతినిధి



జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబరులింగాల నాగరాజు డిమాండ్....డిగ్రీ బాలికల వసతి గృహం వార్డెన్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు పై అధికారులను డిమాండ్ చేశారు ఈ సందర్భంగా హాస్టల్ ను సందర్శిస్తూ నాగరాజు మాట్లాడుతూ సోమవారం మొదలుకొని శుక్రవారం వరకు రోజు ఉదయం ఉడకబెట్టిన కోడిగుడ్డు ఇవ్వాల్సి ఉన్న ఇవ్వకుండా పిల్లలను నోర్లు కొడుతున్నారని ఆయన మండిపడ్డారు. పెరుగుకు బదులు పలచని మజ్జిగ పోస్తున్నారని పిల్లలు పలచటి చారు పెరుగుకు బదులు పలచని మజ్జిగ తినలేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. మెనూ ప్రకారం ఏది సరిగ్గా ఇవ్వడంలేదని ఆయన అన్నారు. నాలుగు బాత్రూములు ఉంటే రెండు బాత్రూం లో మాత్రమే నీరు వస్తుందని 9 రూములలో ఒక్క రూము లో మాత్రమే కరెంటు ఉందని ఆ రూములోనే పిల్లలందరూ రాత్రివేళ నిద్రించడానికి సరైన సౌకర్యం లేదని ఆయన అన్నారు. హాస్టల్ వార్డెన్ మాత్రం ఏ ఒక్కరోజు కూడా హాస్టల్ కు రావడం లేదని ఆయన మండిపడ్డారు. వివిధ తాలూకాల నుండి హాస్టల్లో ఉండి బాగా చదువుకుంటారని తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టల్లో వదిలితే ఎవరు ప్రశ్నించరని వార్డెన్లు వాళ్ల ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని జిల్లాలో ఏ ఒక్క హాస్టల్లో పిల్లలకు సరైన భోజనం పెట్టకుండా సరిగ్గా చూసుకోకపోయినా వార్డెన్లను వదిలే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు దీనిపై వెంటనే జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు

## 18 మంది స్కూల్ పిల్లలను ఎక్కించుకున్న ఆటోపై కేసు నమోదు వనపర్తి రూరల్ ఎస్సై:

ఉదయం న్యూస్ వనపర్తి



పిల్లల ప్రాణాలకే ప్రథమ ప్రాధాన్యత చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది!సురక్షిత ప్రయాణం ం ప్రతి బిడ్డ హక్కుబీ దాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత. రూరల్ ఎస్సై, ట్రాఫిక్ ఎస్సై సంయుక్త తనిఖీల్లో ఉల్లంఘన పట్టుబాటు.వాహనాన్ని ఆర్టీవోకి అప్పగించి చట్టపరమైన చర్య.గురువారం రోజు వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి రూరల్ పోలీసుల నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఓ ఆటోలో సామర్థ్యానికి మించి 18 మంది రాక్ వుడ్ స్కూల్ పిల్లలను ప్రమాదకరంగా తీసుకెళ్తున్న ఆటోను రూరల్ ఎస్సై మరియు ట్రాఫిక్ ఎస్సై లు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, వాహనంపై కేసు నమోదుచేసి ఆర్టీవో విభాగానికి అప్పగించారు.వనపర్తి పోలీసులు ప్రజలకు పాఠశాల విద్యార్థులను తరలించే ప్రతి డ్రైవర్, వాహన యజమాని తప్పనిసరిగా భద్రతా నిబంధనలు పాటించాలి. ఆటోలు లేదా ఇతర వాహనాల్లో సామర్థ్యానికి మించి పిల్లలను ఎక్కించడం చట్టవిరుద్ధమే కాకుండా వారి ప్రాణాలకు ముప్పు కలిగించే ప్రమాదకర చర్య. పిల్లల భవిష్యత్తు వారి తల్లిదండ్రులకే కాదు%ా% సమాజానికీ అమూల్యం. అందుకే తల్లిదండ్రులు, పాఠశాల నిర్వాహకులు తమ పిల్లలు ఎక్కడి వాహనాల్లో వెళు_న్నారు, ఎలా తీసుకెళ్తున్నారు అన్న విషయంపై అప్రమత్తంగా ఉండాలి. రవాణా నిబంధనలు ఉల్లంఘించే ఎవరిపైనా కఠిన చర్యలు తప్పవని విద్యార్థుల భద్రతను ప్రమాదంలో పడేసే ఇటువంటి నిర్లక్ష్యంపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదని వనపర్తి పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

# మిరప రైతులకు శిక్షణ .

ఉదయం.సి.బెలగల్ .నవంబర్21



సి బెళగల్ మండల పరిధిలోని కంబదహల్ గ్రామంలోశుక్రవారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మిరప పంట రైతులకు శిక్షణ కార్యక్రమంనిర్వహిం చారు.
ఈ కార్యక్రమానికిజిల్లా ఏరువాక కేంద్ర కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీమతి సుజాత మరియు ఉద్యాన అధికారి కోడుమూరు మదన్మో హన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.రైతు సేవ కేంద్ర సిబ్బంది సునంద, హనీఫ్ మరియు కంబదహాలు మిరప రైతులు పాల్గొన్నారు. మిరప పంటకు సంబంధించి యాజమాన్య పద్ధతులపై మరియు సమగ్ర సస్యరక్షణ చర్యలపై శిక్షణా కార్యక్రమము నిర్వహించారు.ముఖ్యంగా చలి వాతావరణం లో వచ్చే బూడిద తెగులు మరియు మచ్చ తెగుళ్లలో పై అవగాహన కల్పిస్తూ రైతులు అప్రమత్తంగా ఉండాలనీ అదేవిధంగా రసం పీల్చే పురుగుల ఉధృతి తెలుసుకోవడానికి నీలం మరియు పసుపు బట్టలను రైతులు కచ్చితంగా తమ పొలాలలో పెట్టుకోవాలని సూచించారు

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం మండల అధ్యక్షులు కాశీంవలి

సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

నందవరం (ఉదయం న్యూస్ )



నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి టీడీపీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు కాశీంవలి మాట్లాడుతూ.రైతులకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పెట్టుబడి సాయం అన్నదాత సుఖీభవ రెండవ విడత కింద రైతులకు రూ.7 వేల రూపాయల నగదు బ్యాంకు ఖాతాలో జమ చేయడం సంతోషించదగిన విషయం అన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసి ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు.ఈ సందర్భంగా నందవరం మండల రైతుల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మృతునికి నివాళులు అర్పించిన డిసిసిబి చైర్మన్ మంచూరు

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలము కొనరాజు పల్లి గ్రామ వాస్తవ్యులు బోలిగర్ల వెంకట సుబ్బయ్య మరణించడం జరిగినది. ఈ విషయం తెలుసుకున్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి వారి పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగింది, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమములో అట్లూరు మండల తెలుగుదేశం ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగినది.మృతునికి నివాళులు అర్పించిన డిసిసిబి చైర్మన్ మంచూరు.

## టిడిపి యువ నాయకులు యరపతినేని నిఖిల్ ఆధ్వర్యంలో

దైద అమరలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

గురజాల, ఉదయం న్యూస్, నవంబర్ 21:



పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, గురజాల మండలంలోని దైద బిలం శ్రీ అమరలింగేశ్వర స్వామి దేవస్థానం నందు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యరపతినేని నిఖిల్ శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత ఆయన శుక్రవారం స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానం నందు అయ్యప్ప స్వామి మాలధారణ కావించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలకు చెందిన వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం:

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఎల్ ఎం డి జలాశయంలో చేప పిల్లల విడుదల అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని, ఇందు కోసం నిరంతరం కృషి చేస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.
జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో లోయర్ మానేరు జలాశయంలో 100% రాయితీతో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై జలాశయంలో చేప పిల్లలు విడుదల చేశారు.
అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ. జిల్లా వ్యాప్తంగా రూ. 2 కోట్ల 18 లక్షల వ్యయంతో 2 కోట్ల 20 లక్షల చేప పిల్లలను చెరువులు, కుంటలు జలాశయాల్లో విడుదల చేస్తున్నామని అన్నారు. 80 నుండి 100 ఎంఎం సైజు గల ఈ చేప పిల్లలను విడుదల చేయడం ద్వారా సుమారు 2500 మంది మత్స్యకారులు ప్రత్యక్షంగా, 1300 మంది పరోక్షంగా జీవనోపాధి పొందుతారని తెలిపారు. ఎల్ఎండిలో 30 లక్షల చేపలను విడుదల చేస్తున్నామని అన్నారు.
ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం కుల వృత్తులను ఆదరిస్తూనే ఉందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో మత్స్యశాఖ కాంట్రాక్టర్లకు సంబంధించి పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేసేలా కృషి చేస్తామని అన్నారు. మత్స్యకారుల సొసైటీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా ప్రయత్నిస్తామని తెలిపారు.అనంతరం ప్రమాదవశాత్తు మరణించిన మత్స్య కార్మికుని కుటుంబానికి రూ. 5 లక్షల బీమా చెక్కును అందజేశారు. జిల్లాలో మొట్టమొదటగా మహిళా మత్స్యకార్మిక సహకార సంఘం ఏర్పాటు చేసినందున వారికి రిజిస్ట్రేషన్ పత్రాన్ని అందజేశారు. మత్స్య కార్మిక సంఘంలో సభ్యత్వం తీసుకున్న వారికి సభ్యత్వ నమోదు పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య కార్మిక సంఘం చైర్మన్ పిట్టల రవీందర్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయభారతి, మత్స్య కార్మిక సహకార సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ 62వ జన్మదినం సందర్భంగా మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలోని ఐదు రోడ్ల కూడలిలో శుక్రవారం మండల టిడిపి అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పుట్టినరోజులు పురస్కరించుకొని భారీ కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు ఎస్ఆర్ శ్రీనివాస్ రెడ్డి, సాంబశివారెడ్డి శీలం నరసింహ గౌడ్ కానాల మల్లికార్జున్ రెడ్డి బోలా శ్రీను పూజా శివయ్య యాదవ్,మండల టిడిపి యూత్ అధ్యక్షుడు సన్నపురి శ్రీనివాసులు,గంగరాజు,తదితర నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. అనంతరం ఐదు రోడ్ల పొడవు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తాదులతోపాటు స్థానికంగా ఉన్న ప్రజలందరికీ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా ప్రియతమ నేత మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారు ఇటువంటి పుట్టిన రోజులు వందేళ్లపాటు జరుపుకోవాలని ఆయన ఆయుః ఆరోగ్య అష్ట ఐశ్వర్యాలతో తులతూవుతూ ఉండాలని అదేవిధంగా ఆయన పదవీకాలంలో నియోజకవర్గంలో ఉన్న అనేక రకాలైన సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు మరింత దగ్గర కావాలని వారు ఆకాంక్షించారు ఇప్పటికే కూటమి ప్రభుత్వంలో ఏర్పాటు అయిన తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన అన్ని రకాల హామీలను నెరవేరుస్తూ ప్రజల ముందు కాలరు ఎగరేస్తూ తిరిగేలాగా మా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అన్ని రకాలుగా ముందడుగు వేస్తున్నారని కొనియాడారు. అంతేకాకుండా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో మా ప్రియతమ నేత మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్ట సుధాకర్ యాదవ్ ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్గా పనిచేసే అదే కా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన చిరకాల వాంఛ అయినా శాసనసభ్యుడుగా అత్యధిక మెజార్టీతో గెలవడమే కాకుండా నియోజకవర్గంలో అనేక రకాలైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి మంచి పేరు తెచ్చుకున్నాడని వారు పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలో బ్రహ్మంగారిమఠం మండలానికి నవోదయ పాఠశాలను మంజూరు చేయించడంతోపాటు డాక్టర్స్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహా గురుకుల పాఠశాలకు సంబంధించి నూతన భవనాలను ప్రారంభించడం జరిగిందని ఇదే కాకుండా నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఎక్కడ ఏ సమస్య వచ్చినా తక్షణమే సంబంధిత అధికారులకు తెలియజేసి ఆ పనులను పూర్తి చేస్తూ నియోజకవర్గంలోని ప్రజల మన్ననలను పొందుతున్న ఏకైక వ్యక్తి మా ప్రియతమ నేత శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారేనని వారు పేర్కొన్నారు. ఈయన భవిష్యత్తులో నియోజకవర్గంలో ఉన్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించి ప్రజల నుంచి శభాష్ ఎమ్మెల్యే అనిపించుకుంటారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## హైదరాబాద్ కు చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ స్వాగతం పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
రాష్ట్రపతికి స్వాగతం పలికిన మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 13న హిందు సమ్మేళనం మహా సభకు ముఖ్య అతిథులకు ఆహ్వానం:



**నందవరం (ఉదయం న్యూస్)**

ఎమ్మిగనూరు పట్టణం తేరుబజారు నందు జరుగు హిందు సమ్మేళనం మహా సభకు మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వాములవారి మఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సుభుదేంద్ర తీర్థ స్వాములవారిని ముఖ్య అథితులుగా ఆహ్వానం తెలుపడానికి మఠాధీశులవారిని కలసిన ఆర్ఎస్ఎస్ మరియు బిజెపి నాయకులు.స్వామివారు అక్షింతలు ప్రసాదం ఇచ్చి అందరినీ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం సందర్భంగా బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ మరియు దయాసాగర్ మాట్లాడుచూ 13 న జరిగే హిందు సమ్మేళనం మహా సభకు దాదాపుగా 10 వేలమంది హాజరవుతారని తెలిపారు.ఆర్ఎస్ఎస్ మరియు విహెచ్పి నాయకులు నక్కలమిట్ట నరసప్ప, నాగేశప్ప, రామలింగప్ప, వీరేష్ అలాగే బిజెపి నాయకులు రామన్న గౌడు, శిల్పి భాస్కర్ మరియు సోషల్ మీడియ కన్వినర్ దండు వీరేశ్ పాల్గొన్నారు.

# కోహెడ మండల కేంద్రం ఐకెపి డిఆర్డిఏ లో సీసీ గా పనిచేస్తున్న

## జాగిరి శ్రీనివాస్ గౌడ్ అకాల మరణం చాలా బాధాకరం

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



మహిళా సంఘాల అభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తూ మహిళా సాధికారత ఆర్థిక అభివృద్ధిలో కృషి చేస్తూ గత 24 సంవత్సరాలుగా తన సేవలను అందిస్తూ గురువారం గుండెపోటుతో మరణించడం మనకు తీరని లోటు.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.
తెలంగాణ వచ్చిన
తర్వాత తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగాలు ఏమి ఉండవు అన్ని పర్మినెంట్ ఉద్యోగాలే అని నమ్మ బలికి బీసీ, ఎస్సీ, ఎస్టీల ఓట్లతో రాజ్యంలోకి వచ్చింది. ఉద్యోగస్తులను పర్మినెంట్ చేస్తామని నమ్మబలికి గత పది సంవత్సరాలు కాలయాపన చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం,అదే టిఆర్ఎస్ ప్రభుత్వం.. తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అదే బీసీ, ఎస్సీ, ఎస్టీ ఓట్లతో ప్రభుత్వంలోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ అయినా గాని ఇంతవరకు ఐకెపి ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయలేక పోయారు. ఉద్యోగ భద్రత ఆర్థిక భద్రత లేకుండా గత 20 సంవత్సరాలకు పైగా తెలంగాణలో చాలామంది ఐకెపి ఉద్యోగస్తులు కాంటాక్ట్ ఎంప్లాయిస్ గానే మిగిలిపోయారు. ఇటు పోటీ పరీక్షలకు సన్నద్ధం కాలేక వయసు మీరు పోయి ఉన్న ఉద్యోగాన్నే పరమావధిగా భావించి తన జీవితాలను నెట్టుకొస్తూ గడుపుతున్నారు..ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఐకెపి ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయాలి అలాగే మరణించిన ఉద్యోగి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, అలాగే 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు కోరారు.

# పదవతరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచాలి: DEO శ్యామూల్ పాల్

**నందవరం(ఉదయం న్యూస్)**



మండల పరిధిలో ఉన్నతపాఠశాలను జిల్లావిద్యాధికారి శ్రీ. శ్యామూల్ పాల్ గారు సందర్శించి మధ్యాహ్నం భోజనం తనిఖిచేసి విద్యార్థులను మధ్యాహ్నం భోజనం ఏలా వుంటుందని అడిగి తెలుసుకోవడమైనది మధ్యాహ్నం భోజనం పై%ణజూ% గారు సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాల పరిసరాలు ఆహ్లాదకరంగా వున్నాయి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఉపాధ్యాయులందరూ కృషి చేయడం అభినందించదగ్గ విషయం అని అన్నారు పదవతరగతి విద్యార్థులకు 100రోజుల ప్రణాళికను అమలు చేసి ఉత్తీర్ణతశాతం పెంచాలని తెలియజేశారు కలెక్టర్ గారి ఆదేశాల మేరకు పదవతరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్స్ లో స్నాక్స్ అందజేస్తామని వెనకబడిన విద్యార్థుల పైన ప్రత్యేక దృష్టి పెట్టి ఎట్టి పరిస్థితులలో ఉత్తీర్ణత శాతం పెంచాలని తెలియజేశారు
అనంతరం పాఠశాలకు హింది ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వుంది కనుక మండలంలో అర్హత గల ఉపాధ్యాయులను పనిసర్దుబాటుకింద నియమించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణమరాజు, ఉపాధ్యాయ బృందం వినతిపత్రం ఇవ్వడమైనది ఖచ్చితంగా అర్హతగల SGTలను నియమించమనిMEO%-1 కు ఆదేశాలు ఇస్తామని తెలియజేశారు.
ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శేఖరప్ప, బసవరాజు, ఎల్లప్ప, నరసన్న,వీరుపాక్షి, వెంకటేశ్వర్లు, మద్దయ్య, రాజశేఖర్, ధర్మన్న, రామకృష్ణ,పరమేష్, లక్ష్మి కళ కేశవయ్య,రాజేష్,హనుమంతరావు,రాజు, సాగర్, ఉశ్శేని,కోటేశ్వరాచారి, ఉమాపతి, సూరజ్, రాఘవేంద్ర, శాంతల తదితరులు పాల్గోన్నారు



## తెలుగులో మాట్లాడండి: కలెక్టర్‌కు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

త్వరలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం.
కలెక్టర్లు, మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్.ఇంగ్లీషులో మాట్లాడే ప్రయత్నం చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్.స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నందున తెలుగులో మాట్లాడాలని సూచన.వీడియో కాన్ఫరెన్స్ జరుగుతుండగా ఒక కలెక్టర్ ఆంగ్లంలో వివరాలు తెలియజేస్తుండగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగులో మాట్లాడాలని సూచించారు. మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆంగ్లంలో వివరాలు వెల్లడించే ప్రయత్నం చేయగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలుగజేసుకుని తెలుగులో మాట్లాడాలని అన్నారు. ఈ కాన్ఫరెన్స్?లో స్వయం సహాయక సంఘాల సభ్యులు కూడా ఉన్నారని, వారందరికీ అర్థమయ్యేలా వీలైనంత వరకు తెలుగులో మాట్లాడాలని ఆయన సూచించారు. దీంతో కలెక్టర్ గరిమ తెలుగులో వివరాలు వెల్లడించారు.

## సిబ్బంది సమయపాలన పాటించాలి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్**



సిబ్బంది అందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సీ)ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఆసుపత్రిలో ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇమ్యూనైజేషన్ గది, ఇన్ పేషెంట్ గదులు,ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు సీజనల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటు లో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.సీజనల్ వ్యాధులు పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. ప్రసవాల సంఖ్యపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

# ఇంటర్ విద్యార్థులతో ముఖాముఖి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**






మండల కేంద్రంలో ఉన్న ఎస్వీబీ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థిని విద్యార్థులతో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ గారు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బ్రహ్మంగారిమఠంలోని స్థానిక వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలకు విచ్చేసిన విద్యార్థులతో ముఖాముఖిని ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్,బాల్యవివాహాలు,రోడ్ సేఫ్టీ అంశాలు,చట్టాల పైన అవగాహన కల్పిస్తూ విద్యార్థులను అందులో మమేకం చేసి వారి ద్వారా సమాజం నుండి ఏమైనా సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకుని వాటికి పరిష్కారం ఎలా చూపాలో విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా యాజమాన్యం తరఫున సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ గారిని శాలువతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రమణ,సాలమ్మ, మహిళా పోలీస్ శ్రీజా రాణి లతోపాటు కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ 62వ జన్మదినం సందర్భంగా మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలోని ఐదు రోడ్ల కూడలిలో శుక్రవారం మండల టిడిపి అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు ఎస్ఆర్ శ్రీనివాస్ రెడ్డి, సాంబశివారెడ్డి శీలం నరసింహ గౌడ్ కానాల మల్లికార్జున్ రెడ్డి బోలా శ్రీను పూజా శివయ్య యాదవ్,మండల టిడిపి యూత్ అధ్యక్షుడు సన్నపురి శ్రీనివాసులు,గంగరాజు,తదితర నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# పరిశుభ్రమైన హరిత గ్రామాలే ధ్యేయం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



కేంద్ర ప్రభుత్వం, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ చేపట్టిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు స్థానికీకరణ కార్యక్రమంలో భాగంగా థీమ్ 5 అయిన పరిశుభ్రమైన మరియు హరిత గ్రామం కింద బ్రహ్మంగారి మఠం మండలం నందు తోట్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగినది. ఈరోజు అనగా 21వతేదీ , శుక్రవారం నాడు ఉదయం 6 గంటలకే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు అలాగే హరిత రాయబారులు అందరూ వాళ్లకు కేటాయించిన వీధులలో పరిసరాల పరిశుభ్రత చేపట్టి ముళ్ళపొదలను తొలగించి వీధులను శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లి, పొడిచెత్తను సమీపంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి మఠం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి గారు, గ్రామ సర్పంచ్, అన్ని శాఖల మండల అధికారులు, పాల్గొన్నారు. ఎంపిడిఓ గారు అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రతి వీధి కలియతిరిగి, పరిశుభ్రత కార్యక్రమాలను పరవేక్షించి, స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని , పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వారికి వివరించి, ప్రతి ఒక్కరూ కూడా వారి వీధులను శుభ్రంగా ఉంచుకునేటట్లు స్థానిక హరితరాయబారులకు సహకరించి తొట్లపల్లె గ్రామపంచాయతీ పరిధిలోనిగ్రామాలను ఆదర్శ గ్రామంగా పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దేలా ప్రభుత్వానికి సహకరించగలరని కోరడం జరిగినది.



# రక్తంలో కొలెస్ట్రాల్ తగ్గాలంటే...

రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే స్ట్రోక్స్, గుండెపోటు వంటి సమస్యలు వస్తాయి. శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు అవసరం. కానీ, ఆ కొవ్వుని సరైన స్థాయిలో ఉంచుకోవాలి. శరీరంలోని కొవ్వుని కరిగించడంలో వాము హెల్ప్ చేస్తుంది. దానిని ఎలా తీసుకోవాలో తెలుసుకోండి.



రక్తంలో కొవ్వు.. కొవ్వు అనేది రక్తం, కణాల్లో కనిపించే మైనపు పదార్థం. శరీరంలోని కొవ్వుని కాలేయం ఎక్కువగా వాడుతుంది. మిగిలినది మనం తినే ఆహారం నుండి వస్తుంది. శరీరానికి కొవ్వు అవసరం. ఇది శరీరంలో విటమిన్ డి, హార్మోన్లు, ద్రవాలను తయారుచేస్తాయి. శరీర అవయవాల పనితీరుకు హెల్ప్ చేస్తుంది. కానీ, ఎక్కువ అయితే మంచిది కాదు. శరీరంలో ఇది చాలా ఎక్కువగా ఉంటే ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఇది ఎక్కువ రోజులు కొనసాగితే గుండెలోని ధమనులకి మంచిది కాదు. దీని వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే కొవ్వు స్థాయిని అదుపు చేయాలి. సహజంగా కొవ్వుని కంట్రోల్ చేసేందుకు వాము హెల్ప్ చేస్తుంది. వాములో పోషకాలు.. వాములో నియాసిన్, థయామిన్, సోడియం, ఫాస్పరస్, పొటాషియం, ప్రోటీన్, జింక్, ఐరన్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, సోడియం, ఫొలేట్, విటమిన్ ఎ, మెగ్నీషియం, కాల్షియం వంటి విటమిన్స్, మినరల్స్ ఉన్నాయి. ఇందులో కొవ్వు ఆమ్లాలు, ఫైబర్, ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్స్, యాంటీ ఆక్సిడెంట్స్ కూడా ఉన్నాయి. ఇందులో ముఖ్యమైన నూనె ఉంటుంది. కొవ్వుని ఎలా తగ్గిస్తుంది.. వాములోని ఫైబర్, ఫ్యాటీ యాసిడ్స్ ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్‌కి హెల్ప్ చేస్తాయి. ఇది ఆహారానికి రుచిని ఇస్తుంది. ముఖ్య పోషకాల స్టోర్ హౌస్. ఆయుర్వేదం వామును ఎక్కువగా సిఫార్సు చేస్తుంది. వాములో యాంటీ హైపర్లిపిడెమిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేస్తాయి. ఎలా తీసుకోవాలి.. వాము మంచిదే అయినప్పటికీ, ఎక్కువగా తీసుకోకూడదు. వాముని వంటలో వాడుతుంది. ఓ గ్లాస్ నీటిలో ఓ టీ స్పూన్ లేదా ఐదు గ్రాముల వాము వేసి స్టౌ ఆఫ్ చేయండి. కొన్ని నిమిషాలు అలానే మరిగించాలి. ఆ తర్వాత గోరువెచ్చగా ఉన్నప్పుడే తాగాలి. దీనిని నానబెట్టి తాగితే శరీరంలో థైమోల్ శోషణ వేగవంతం అవుతుంది. బెస్ట్ రిజల్ట్స్ కోసం ఉదయాన్నే తాగాలి. ఇది గుర్తుంచుకోండి.. వామును ఎక్కువగా తీసుకుంటే కళ్ళు తిరిగి, వికారం, వాంతులు అవుతాయి. దీని వల్ల అలర్జీ వచ్చే అవకాశం ఉంది. వాముని శారీరక స్థితిని బట్టి వైద్యుల సలహా మేరకు తీసుకోవాలి. వాము ప్రయోజనా లు పొందడానికి దీనిని ఆహారంలో తీసుకోవాలి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# పెద్దవారికి థైరాయిడ్ ఉంటే..

ఈ రోజుల్లో థైరాయిడ్ సమస్యతో బాధపడేవారి సంఖ్య ఎక్కువవుతోంది. వృద్ధుల్లోనూ థైరాయిడ్ సమస్య ఎదురవుతోంది. వయస్సు మీద పడినవారిలో ఎక్కువగా హైపోథైరాయిడి జం వచ్చే అవకాశం ఉంది. వృద్ధుల్లో థైరాయిడ్ హార్మోన్ మోతాదులు తగ్గుతుంది, ఇది వయసుతో పాటు నెమ్మదిగా ఎక్కువవుతుంది కూడా. అయితే, చాలా మందికి హైపోథైరా యిడిజం ఉన్నట్లు తెలియదు. లక్షణాలు సరిగ్గా కనిపించకపోవ డం, వేరే అనారోగ్యాల కారణంగా.. హైపోథైరాయిడిజం ఉందని తెలుసుకోలేరు. థైరాయిడ్ హార్మోన్ మోతాదులు తగ్గితే.. శరీరంలో అవయవాల పనితీరు నెమ్మదిస్తుంది. థైరా యిడ్ హార్మోన్ విడుదల తక్కువైతే.. జ్ఞాపకశక్తి తగ్గిపోవచ్చు, చర్మం పొడిబారటం, మలబద్ధకం, బరువు పెరగడం వంటి సమస్యలు ఎదురవుతాయి. వృద్ధుల్లో హైపోథైరాయిడిజమ్ లక్షణాలు ఎలా ఉంటాయో ఈ స్టోరీలో చూద్దాం. కీళ్లు, కండరాలు నొప్పులు.. వయస్సు మీద పడేకొద్దీ.. కీళ్లు, కండరాల నొప్పులు రావడం సహజం అయితే, శరీరంలో థైరాయిడ్ స్థాయిలు తగ్గినా.. కీళ్లు, కండరాల నొప్పులు వచ్చే అవకాశం ఉంది. . హైపోథైరాయిడిజమ్‌లో జీవక్రియ నెమ్మదిస్తుంది, దీంతో ఒంట్లో నీరు ఎక్కువవుతుంది. ఇది కీళ్లు, కండరాల నొప్పులకు దారితీస్తుంది. ముఖ్యంగా కాళ్లలోని పెద్ద కండరాల నొప్పులు వచ్చే ప్రమాదం ఉంది. కొలెస్ట్రాల్ పెరుగుతుంది.. థైరాయిడ్ హార్మోన్లు మోతాదు తక్కువైతే.. శరీరం కొలెస్ట్రాల్‌ను విడగొట్టలేదు. చెడ్డ కొలెస్ట్రాల్‌ను తొలగించలేదు. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ మోతాదులు పెరిగిపోతాయి. మలబద్ధకం.. శరీరంలో థైరాయిడ్ హార్మోన్ హార్మోన్లు పడిపోతే.. మలబద్ధకం సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. థైరాయిడ్ హార్మోన్ తక్కువైతే.. శరీరంలో పేగు కదలకలు మందగిస్తాయి. దీని కారణంగా స్టూల్ మూవ్‌మెంట్ తక్కువగా ఉంటుంది. గుండె సమస్యలు.. హైపోథైరాయిడిజమ్ వల్ల రక్తం పరిమాణం తగ్గుతుంది. గుండె కండర సంకోచాలు బలహీనమవుతాయి. గుండె వేగం నెమ్మదిస్తుంది. ఇవన్నీ గుండె సమస్యలకు దారితీస్తాయి. గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గితే నీరసం ఆవహిస్తుం టుంది. నెమ్మదిగా నడుస్తుంటారు. సమస్య మరింత తీవ్రమైతే ఊపిరితిత్తుల్లో, కాళ్లలో నీరు చేరుతుం ది. ఇది ఆయాసం, కాళ్ల వాపులకు దారితీ స్తుంది. మానసిక సమస్యలు.. థైరాయిడ్ పనితీరు తగ్గితే.. కుంగుబాటు (డిప్రెషన్)కు దారితీస్తుంది. కొందరు భ్రాంతులకూ లోనవుతుంటారు. మతిమరుపు.. జ్ఞాపకశక్తి తగ్గటం, ఏకాగ్రత కుదరకపోవటం, నిర్ణయాలు సరిగా తీసుకోలేకపో వటమూ హైపోథైరాయిడిజమ్ లక్షణాలు కావొచ్చు. ఎందుకంటే మెదడు పనితీరు, విషయగ్రహణ, మానసిక స్థితి తీరుతెన్నుల్లో థైరాయిడ్ హార్మోన్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి తగ్గిపోతే వీటి పనితీరూ మారిపోతుంది.



# పెదాలు నల్లగా మారి పగులుతున్నాయా..





చలికాలం వచ్చిందంటే చాలు.. చాలా మందికి పెదవులు పగిలిపోతాయి. ఈ సమస్యని దూరం చేయాంటే ఏం చేయాలో చూద్దాం. చలికాలం వచ్చిందంటే చాలు. చర్మ సమస్యలు వస్తాయి. అందులో ముఖ్యంగా పెదాలు కూడా పగులుతుంటాయి. దీంతో చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఇలాంటి సమస్యల్ని దూరం చేయాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో తెలుసుకోండి. గ్రీన్ టీ వాడిన బ్యాగ్స్‌ని వేడినీటిలో నానబెట్టి తర్వాత పెదాలపై అప్లై చేసి మసాజ్ చేయడం వల్ల పెదాలపై నలుపుని తగ్గిస్తాయి. రెగ్యులర్‌గా ఇలా చేస్తే పెదాలపై నలుపు తగ్గుతుంది. ఈ టిప్ వారానికి రెండు సార్లు ఫాలో అవ్వొచ్చు. కొబ్బరి నూనె.. కొబ్బరి నూనెలో మాయిశ్చరైజర్ గుణాలు ఉన్నాయి. ఇవి పెదవుల అందాన్ని, మృదుత్వాన్ని పెంచడానికి హెల్ప్ చేస్తాయి. కాబట్టి రోజూ రాత్రి పడుకునే ముందు కొబ్బరినూనె అప్లై చేయడం మంచిది. పసుపు.. కొందరి పెదాలు నల్లగా మారుతుంటాయి. అలాంటి సమస్యని దూరం చేయాలంటే పాలలో పసుపుని బాగా కలిపి పెదాలపై అప్లై చేయాలి. కాసేపటి తర్వాత మెల్లిగా మసాజ్ చేస్తూ పెదాలను క్లీన్ చేయాలి. బాదం ఆయిల్.. బాదం ఆయిల్‌లో మాయిశ్చరైజింగ్ గుణాలు కూడా ఉన్నాయి. ఇది పెదాలను హైడ్రేట్‌గా ఉంచడంలో సాయపడతాయి. దీనివల్ల పెదాల అందాన్ని పెంచుతాయి. దోసకాయ.. దోసకాయ తురుము కూడా పెదాలని అందంగా చేస్తుంది. అందుకోసం ముందుగా దోసకాయని తురుములా చేయాలి. అందులో నుంచి రసాన్ని పిండాలి. పెదవులపై ఈ రసాన్ని రాయండి. దీని వల్ల పెదాలపై నలుపు తగ్గుతుంది. పెదాలు పగలకుండా ఉంటాయి. రోజ్ వాటర్.. రోజ్ వాటర్ ఓ ఆస్ట్రింజెంట్. దీన్ని అప్లై చేస్తే పెదాల నుండి టాక్సిన్స్ తగ్గి పెదాలు అందంగా మారతాయి. కాబట్టి, రెగ్యులర్‌గా ఈ రోజ్ వాటర్ అప్లై చేస్తే పెదాలు మాయిశ్చర్ అవుతాయి. పెదాలపై తేమ పెరుగుతుంది. తేనె.. తేనె కూడా నేచురల్ మాయిశ్చరైజర్. దీన్ని పెదాలపై అప్లై చేస్తే పెదాలు హైడ్రేట్ అవుతాయి. దీంతో పొడిబారడం సమస్య తగ్గి పెదాలు పగిలిపోవడం వంటి సమస్యలు తగ్గుతాయి. ఇలాంటి సహజ పదార్థాలు వాడడం వల్ల ఎలాంటి సమస్యలు ఉండవు. నిమ్మరసం.. నిమ్మరసం అనేది ఓ సహజ బ్లీచింగ్ ఏజెంట్. నిమ్మరసాన్ని పెదాలపై రాయాలి. 10 నిమిషాల తర్వాత కడిగితే పొడిబారడం తగ్గుతుంది. దీని వల్ల పెదాలపై చర్మాన్ని సున్నితంగా మారుస్తుంది. పెదాలు పగలవు. కలబందలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, మాయిశ్చరైజింగ్ గుణాలు ఉన్నాయి. దీనిని పెదాలపై అప్లై చేస్తే పొడి పెదాలు, ఇతర సమస్యలు దూరవుతాయి. అందుకే రెగ్యులర్‌గా ఈ టిప్ ఫాలో అయితే పెదాలు పగలడం, నల్లగా మారడం వంటి సమస్యలు ఉండవు.















# మీ పిల్లలు తినేప్పుడు ఫోన్ చూస్తున్నారా..?

ఈ రోజుల్లో పిల్లలకు ఫోన్ చూస్తూ తినడం అలవాటైపోయింది. అయితే, ఈ అలవాటు వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారింది. ప్రతి ఒక్కరూ స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగిస్తున్నారు. పిసి పిల్లల్లోనూ ఫోన్ వాడకం వ్యసనంగా మారుతోంది. చాలా మంది అమ్మలు.. పిల్లలకు ఫోన్ చూపిస్తూ అన్నం తినిపిస్తూ ఉంటారు. భోజనం తినడానికి కొంచెం మారం చేసినా.. ఫోన్ పిల్లల ముందు పెట్టేస్తుం టారు అమ్మలు. ఒక అధ్యయనం ప్రకారం, 2 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో 90 శాతం మంది మొబైల్ ఫోన్‌లను చూస్తూ ఆహారం తింటున్నారని తేలింది. పిల్లల కడుపు నిండుతుందని అనుకుంటున్నారు కానీ.. ఫోన్ చూసి ఆహారం తినడం వల్ల అనేక దుష్ప్రభావాలు ఎదురవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ పద్ధతి క్రమంగా పిల్లలకు అలవాటుగా మారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. ఫుడ్ టేస్ట్ చూడలేరు.. పిల్లలు మొబైల్ చూస్తూ తింటే.. అతను ఎంత తింటున్నాడో అతనికి తెలియదు. వారి ప్లేట్‌లో ఏ ఫుడ్ ఉందో కూడా చూడరు. అటువంటి పరిస్థితిలో, ఒకరు అవసరానికి మించి తింటారు, ఇది ఊబకాయం ముప్పును పెంచుతుంది. మొబైల్ చూస్తూ ఆహారం తినడం వల్ల, పిల్లలు ఆహారాన్ని రుచి చూడటం మరచిపోతారు. తిండి బాగుందో లేదో అతనికి అర్థం కాదు. పిల్లవాడు మొబైల్ చూస్తూ తింటాడు, ఎప్పుడు ఆహారం తిన్నాడో కూడా అతనికి గుర్తిండదు. ఆహారం ఆలస్యంగా జీర్ణమవుతుంది.. భోజనం చేస్తూ ఫోన్ చూడటం వల్ల జీవక్రియ రేటు తగ్గుతుంది. దీని వల్ల ఆహారం ఆలస్యంగా జీర్ణమవుతుంది, కొవ్వును కాల్చే ప్రక్రియ కూడా మందగిస్తుంది. మీ చిన్నారి ఫోన్ చూస్తూ తింటుంటే, ఫిజికల్‌గా యాక్టివ్‌గా లేకపోతే.. అతని జీవక్రియ మందగించే అవకాశం ఉంది.

తల్లి-పిల్లల బంధంపై ప్రతికూల ప్రభావం పడుతుంది.. పిల్లలు స్మార్ట్‌ఫోన్‌కు ఎడిక్ట్ అయితే.. తల్లిదండ్రులతో అతని బాండింగ్‌పా ఎఫెక్ట్ పడుతుంది. పిల్లలు స్మార్ట్ ఫోన్ చూస్తూ తింటుంటే.. వాళ్లు అన్నం తినిపిస్తున్న అమ్మ వంక కూడా చూడడు. ఈ అలవాటు తల్లీ, బిడ్డ బంధంపై చెడు ప్రబావం చూపుతుంది. అంతేకాదు.. పిల్లల మెదడుకు కూడా హానికరం చేస్తుంది. కళ్లకు హాని చేస్తుంది.. పిల్లలు స్మార్ట్‌ఫోన్ చూస్తూ ఉంటే.. వారి కళ్లు కూడా బలహీనపడతాయి. మహమ్మారి తర్వాత పిల్లల్లో మయోపియా పెరగడానికి ఈ అలవాటు కూడా ఒక కారణం. ఇలా మానిపించండి.. పిల్లలు తమ తల్లిదండ్రులను చూసి అన్నీ నేర్చుకుంటారు. మీరు భోజన సమయంలో స్మార్ట్‌ఫోన్, లాఫ్‌టాప్‌కు చూడకూడదని గుర్తుంచుకోండి. పిల్లలకు ఫోన్ చూస్తూ తినే అలవాటు ఉంటే, వాళ్లకు ఫుల్ ఆకలిగా ఉన్నప్పుడే భోజనం పెట్టండి. మీ బిడ్డ ఆకలితో ఉన్నప్పుడు, అతను అల్లరి చేయండు,మొబైల్ గురించి ఆలోచించడు. కేవలం భోజనంపైనే ధ్యాస పెడతారు. మొబైల్ లేకుండా ఐదు నిమిషాల పాటు వారికి ఆహారం పెట్టడానికి ప్రయత్నించండి. అతను సరిగ్గా తింటే, ఈ సమయాన్ని పెంచవచ్చు. మీ పిల్లలకు భోజనం పెట్టేప్పుడు.. వాళ్లతో మాట్లాడుతూ ఉండండి. ఫుడ్ టేస్ట్, రంగు గురుంచి అడగండి. నవ్వుతూ, జోకులేస్తూ, సరదాగా గడిపితే మొబైల్ ఫోన్ చూపించి పిల్లలకు తిండి పెట్టాల్సిన అవసరం ఉండదు.







# రోజుకు 6 గంటలు కూర్చునే ఉంటున్నారా..

శారీరక శ్రమ లేకపోతే.. అనేక ఆరోగ్య సమస్యల ముప్పు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో డెస్క్ జాబ్ చేసేవారి సంఖ్య ఎక్కువైంది. కంప్యూటర్, లాప్‌టాప్‌ల ముందే గంటల కొద్దీ సమయం గడుపుతున్నారు. ఆఫీస్ పని పూర్తైన తర్వాత కూడా.. టీవీ, ఫోన్లు చూస్తూ టైమ్‌పాస్ చేసేస్తుంటారు. ఫలితంగా చాలామంది రోజంతా ఇంట్లో ఎలాంటి శారీరక శ్రమ లేకుండా గడుపుతున్నారు. ఇంట్లో ఉండేవారు కూడా బద్ధకం కారణంగా సోఫాలకు, బెడ్‌లకే అతుక్కుపోయి ఉంటున్నారు. రోజూ పగిటి పూట ఆరు గంటలు, అంతకంటే ఎక్కువ సమయం కూర్చునే ఉండటం లేదా పడుకుని ఉండేవారు, శారీరశ్రమ లేనివారు.. నిశ్చల జీవనశైలి ఫాలో అవుతున్నట్లు అర్థం అని నిపుణులు చెబుతున్నారు. శారీరక శ్రమ లేకపోతే అనేక ఆరోగ్య సమస్యలకు ఆహ్వానం పలికినట్లే అని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల తెలియకుండానే మన శరీరానికి బద్ధకం అలవాటవుతుంది. నిశ్చల జీవనశైలి కారణంగా.. అనేక ఆరోగ్య సమస్యల ముప్పు పెరుగుతుంది, మానసిక స్థితిపై కూడా ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. నిశ్చల జీవనశైలి కారణంగా ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయో ఈ స్టోరీలో చూద్దాం. గుండె జబ్బులు ముప్పు పెరుగుతుంది.. తగినంత శారీరక శ్రమ లేకపోతే.. గుండె జబ్బుల ముప్పు పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిశ్చలజీవనశైలి కారణంగా కార్డియోమయోపతి సమస్య వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. కార్డియోమయో పతి వల్ల గుండెకు ఆక్సిజన్-రిచ్ బ్లడ్ పంపింగ్ తగ్గుతుంది. శారీరక శ్రమ లేకపోతే.. శరీరంలో కొవ్వు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. చెడు కొలెస్ట్రాల్ గుండె సమస్యలు, హార్ట్ ఎటాక్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఉబకాయం.. తగినంత శారీరక శ్రమ లేకపోతే.. శరీరంలో క్యాలరీ బర్న్ తగ్గుతుంది. నిశ్చల జీవనశైలి కారణంగా.. శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి, పెద్దలు, యుక్తవయస్కులు వారానికి కనీసం రెండున్నర గంటలు శారీరక శ్రమలో పాల్గొనాలని నిపుణులు సూచిస్తున్నారు. నిశ్చల జీవనశైలి అధిక బరువు, ఊబకాయానికి దారితీయవచ్చని తాజా అధ్యయనం పేర్కొంది. మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది.. వ్యాయామం చేసినప్పుడు.. మెదడు సెరోటోనిన్ వంటి న్యూరోట్రాన్స్మిటర్ల విడుదలను ప్రేరేపిస్తుంది. సెరోటోనిన్ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. నిశ్చల జీవన శైలి ఫాలో అయ్యేవారిలో.. సెరొటోనిన్ విడుదల తక్కువగా ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది.. తగినంత శారీరక శ్రమలేకపోతే.. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. చెడు కొలెస్ట్రాల్ లెవల్స్ ఎక్కువైతే.. ధమనులలో పేరుకుపోతుంది, ఫలకం ఏర్పడుతుంది, రక్త నాళాలు సంకుచితం అవుతాయి. ఈ సంకుచితం.. రక్త ప్రవాహాన్ని పరిమితం చేస్తుంది, అధిక చెడు కొలెస్ట్రాల్ స్థాయిల కారణంగా.. గుండె రక్తనాళాల్లో పూడికలు ఏర్పడే ముప్పు ఎక్కువవుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే.. గుండె సమస్యలు, స్ట్రోక్, హార్‌ఎటాక్, హైపర్‌టెన్షన్ వంటి తీవ్ర సమస్యల ముప్పు పెంచుతుంది. టైప్-2 డయాబెటిస్ ముప్పు పెరుగుతుంది.. ఫిజికల్‌గా యాక్టివ్‌గా లేకపోతే.. శరీరం ఇన్సులిన్‌కు తక్కువగా స్పందిస్తుంది. దీంతో టైప్2 డయాబెటిస్ వచ్చే ముప్పు పెరుగుతుంది. పిల్లలతోపాటు పెద్దలూ రోజూ అరగంటైనా వ్యాయామం, శారీరక శ్రమ, యోగా చేస్తే ఎన్నో అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.



# విటమిన్ డి లోపం ఉందా.. ఇలా చేయండి..



విటమిన్ డి లోపం అనేది నేడు చాలా మంది ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య. దీనిని తగ్గించుకునేందుకు ట్యాబ్లెట్స్ వేసుకుంటారు. అలా కాకుండా కొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవచ్చు. అవేంటో చూద్దాం.

విటమిన్ డి లోపం ఉందా.. ఇలా చేయండి..

విటమిన్ డి లోపం.. మిగతా సమయాల్లో కంటే చలికాలంలో ఎక్కువగా ఈ సమస్య వస్తుంది. దీని వల్ల చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఇమ్యూనిటీ తగ్గడం, ఎముకల సమస్యలు చర్మ, జుట్టు సమస్యల వంటివి వస్తాయి. ఇలాంటివన్నీ దూరమవ్వాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో తెలుసుకోండి.

విటమిన్ డి.. విటమిన్ డి అనేది సహజంగానే అందుతుంది. కొన్ని కారణాలతో దీనిని తగిన విధంగా అందకపోతే విటమిన్ డి లోపం సమస్య వస్తుంది. దీని నుంచి బయట పడాలంటే మందులు వాడొచ్చు. అది డాక్టర్ సలహాతోనే తీసుకోవాలి. వీటితో పాటు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణంగా మనం మధ్యాహ్నం, రాత్రి సమయంలో ఫ్యాటీ ఫుడ్స్ తింటాం. కాబట్టి, సరైన టైమ్‌కి తినేలా చూసుకోండి. కొవ్వు పదార్థాలు తినకపోతే ఓ చెంచా నెయ్యి తినొచ్చు. విటమిన్ డి ట్యాబ్లెట్స్ తీసుకుంటే నెయ్యి తర్వాతే తీసుకోవాలి. నెయ్యి గుడ్ ఫ్యాట్స్. అందుకే నెయ్యి తర్వాత విటమిన్ డి ట్యాబ్లెట్స్ తీసుకోవాలి.

విటమిన్ డి ఓ ముఖ్యమైన కొవ్వు. మీరు ఎక్కువ బెనిఫిట్స్ పొందాలనుకుంటే కొవ్వు పదార్థాలు తినడం, తిన్న వెంటనే ఫ్యాటీ ఫుడ్స్ తింటే బెనిఫిట్స్ అందుతాయి. ఉదయం, సాయంత్రం ఎప్పుడైనా తినొచ్చు. ఫ్యాటీ ఫుడ్స్ మాత్రం తీసుకోవాలి.

డాక్టర్ సలహా.. ఎప్పుడైనా సరే విటమిన్ డి ట్యాబ్లెట్స్ డాక్టర్ సలహా తర్వాతే తీసుకోవాలి. అది కూడా వారు రక్త పరీక్ష చేశాకే ఇస్తారు. అలానే తీసుకోవాలి. ఎందుకంటే చాలా మందికి వేర్వేరు డొసేజెస్ ఉంటాయి. అందుకే అలానే తీసుకోవాలి. సాధ్యమైనంత వరకూ సహజ మార్గాల ద్వారా దీన్ని తీసుకోవచ్చు. వీటితో పాటు.. రోజుకి 10 నిమిషాల పాటు సూర్యరశ్మిలో ఉండాలి. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ సూర్యరశ్మికి ఉంటే విటమిన్ డి స్థాయిలు పెరుగుతాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. కొన్ని రోజులు రెగ్యులర్‌గా ట్యాబ్లెట్స్ తీసుకుంటే సమస్య తగ్గుతుంది. తర్వాత కొన్ని రోజులు మళ్ళీ సమస్య వస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా విటమిన్ డి స్థాయిని రెగ్యులర్‌గా చెక్ చేయాలి.

# నేటినుండి యాషెస్? సిరీస్




## సిద్ధంగా ఇంగ్లాండ్- ఆస్ట్రేలియా జట్లు పెర్త్ వేదికగా తొలి టెస్టు ప్రారంభం

**ఆస్ట్రేలియా జట్టు : ఉస్మాన్ ఖవాజా, జేక్ వెదరాల్, మార్నస్ లాబుషేన్,స్టీవ్ స్మిత్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, కామెరాన్ గ్రీన్, అలెక్స్ కేరీ (వికెట్ కీపర్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, బ్రెండన్ డాగెట్, స్కాట్ బోలాండ్, బ్యూ వెబ్‌స్టర్, జోష్ ఇంగ్లిస్, మైఖేల్ నెసెర్**

టెస్టు క్రికెట్?లో ప్రతిష్ఠాత్మక సిరీస్ యాషెస్? కు అంతా రెడీ అయ్యింది. ఆస్ట్రేలియా వేదికగా మరికొన్ని గంటల్లోనే ఈ సిరీస్? ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్– ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే ఈ యాషెస్ టెస్టు సిరీస్?ను క్రికెట్?లో అతిపెద్ద టెస్టు సిరీస్?గా అభివర్ణిస్తారు. ఐదు మ్యాచ్?ల సిరీస్?లో భాగంగా నవంబర్ 21న పెర్త్ వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈసారి ఈ సిరీస్?కు ఆస్ట్రేలియా ఆతిథ్యం ఇస్తుంది. ఇరుజట్ల ఆటగాళ్లు ఇప్పటికే నెట్స్?లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. ద్వైపాక్షిక సిరీస్?లు ఎన్ని ఉన్నప్పటికీ, ఇరుజట్లు ఈ సిరీస్?ను మాత్రం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటాయి. ఈ సిరీస్?లో నెగ్గాలని తీవ్రంగా ప్రయత్నిస్తాయి. ఈ క్రమంలోనే కాంట్రవర్సీలు, ప్రత్యర్థుల మధ్య మాటల యుద్ధాలు ఇవన్నీ ఇంకొక ఎత్తు! ఇందులో బ్యాటర్ సెంచరీ చేసినా, బౌలర్ ఐదు వికెట్లు కూల్చినా ఆ ప్లేయర్ పేరు మార్మోగిపోతుంది. అలాంటి సిరీస్?కు ఆసీస్, ఇంగ్లాండ్ ప్లేయర్లు రెడీ అయ్యి, టెస్టు క్రికెట్ ఫ్యాన్స్?కు ఫుల్? మజా ఇవ్వనున్నారు.ఆస్ట్రేలియా పిచ్?లపై ఫాస్ట్ బౌలర్ల ఆధిపత్యం ఉంది. రేపు పెర్త్ స్టేడియంలో జరగనున్న యాషెస్ తొలి మ్యాచ్?లోనూ పిచ్? పేసర్లకే సహకరించవచ్చు! అలాగే ఈ పిచ్?పై టెస్టుల్లో ఆసీస్?కు మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. ఆతిథ్య ఆస్ట్రేలియా ఇక్కడ నాలుగు మ్యాచ్‌లు గెలిచింది. పెర్త్ స్టేడియంలో జరిగిన అన్ని టెస్ట్ మ్యాచ్‌ల్లో ముందుగా బ్యాటింగ్ చేసిన జట్టు గెలిచింది. అందుకే ఈ మ్యాచ్‌లో టాస్ కీలక పాత్ర పోషిస్తుంది. టాస్ గెలిచిన జట్టు ముందుగా బ్యాటింగ్ తీసుకనే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.పెర్త్? వేదికగా జరిగనున్న తొలి టెస్టు ఉదయం 7:50 గంటలకు ప్రారంభమవుతుంది. దీనికి అరగంట ముందు టాస్ పడుతుంది. టీవీలో స్టార్ స్పోర్ట్స్‌కు సంబంధించిన ఛానెళ్లలో లైవ్ చూడవచ్చు. అలాగే జియో హాట్‌స్టార్? ఓటీటీలో లైవ్ స్ట్రీమింగ్ చేయవచ్చు. అయితే దీనికి సబ్?స్క్రిప్షన్ తీలుకోవాల్సి ఉంటుంది. కానీ జియో యూజర్లకు ఎంపిక చేసిన ప్లాన్?పై ఫ్రీగా అందిస్తోంది. కాగా, ఈ సిరీస్? 1882– 83లో ప్రారంభమైంది. అంటే దీని చరిత్ర 140 సంవత్సరాలకు పైమాటే! ఇరు దేశాలకు ఈ సిరీస్ ప్రతిష్ఠాత్మకం. ఇప్పటిదాకా యాషెస్‌లో 73 సిరీస్‌లు జరిగాయి. చివరిసారిగా 2023లో సిరీస్ జరిగింది. అప్పుడు ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది. ఓవరాల్?గా ఆసీస్? 34సార్లు నెగ్గగా, ఇంగ్లాండ్ 32 సార్లు సిరీస్?లో దక్కించుకుంది. 7 సిరీస్?లు డ్రా గా ముగిశాయి. ఇక టెస్టుల విషయానికొస్తే, 364 టెస్టు మ్యాచ్‌ల్లో ఆసీస్– ఇంగ్లాండ్ తలపడ్డాయి. ఇందులోనూ ఆస్ట్రేలియా ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఆసీస్? 152 టెస్టుల్లో విజయం సాధించగా, ఇంగ్లాండ్ 112 మ్యాచ్‌ల్లో నెగ్గింది. మరో 97 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి.

ఇంగ్లాండ్ జట్టు: బెన్ డకెట్, జాక్ క్రాలే, ఓల్లీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జేమీ స్మిత్ (వికెట్ కీపర్), గస్ అట్కిన్సన్, జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్, బ్రైడాన్ కార్సే, షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, మాథ్యూ పాట్స్, జోష్ టోంగ్, విల్ జాక్స్




# ఐపీఎల్ 19వ సీజన్‌కు రంగం సిద్ధం

## అబుదాబిలో డిసెంబర్ 16న వేలం

క్రికెట్ ప్రేమికులకు పండగలాంటి వార్త ఇది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 19వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. రాబోయే ఐపీఎల్ 2026 కోసం మినీ వేలం వచ్చే నెల జరగనుంది. దీనికి సంబంధించిన తేదీ, వేదిక వివరాలను బీసీసీఐ తాజాగా ప్రకటించింది. ఈసారి వేలాన్ని విదేశాల్లోని అబుదాబిలోని ఎతిహాద్ అరేనాలో డిసెంబర్ 16న నిర్వహించనున్నారు. మినీ వేలానికి ముందు 10 జట్లు కలిసి మొత్తం 173 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకున్నాయి. వీరిలో 49 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. ఫ్రాంచైజీలు కొనుగోలు చేయడానికి ఇంకా 77 స్లాట్‌లు మిగిలి ఉన్నాయి. అన్ని జట్ల పర్సులలో కలిపి మొత్తం రూ.237.55 కోట్ల డబ్బు వేలంలో అందుబాటులో ఉంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం.. ఒక జట్టులో గరిష్టంగా 25 మంది ఆటగాళ్లు ఉండవచ్చు. పంజాబ్ కింగ్స్ 21 మందిని, గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ చెరో 20 మందిని ఇప్పటికే రిటైన్ చేసుకున్నాయి. ఫ్రాంచైజీల వద్ద మిగిలిన డబ్బు లెక్కల ప్రకారం.. కోల్‌కతా నైట్ రైడర్స్ వద్ద అత్యధికంగా రూ.64.3 కోట్లు ఉన్నాయి. వీరు ఏకంగా 13 మంది ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. ఆండ్రే రసెల్, వెంకటేశ్ అయ్యర్ వంటి ఖరీదైన ఆటగాళ్లను కేకేఆర్ విడుదల చేయడం దీనికి కారణం. మరోవైపు, సన్‌రైజర్స్ హైదరాబాద్ పర్స్‌లో రూ.25.5 కోట్లు మిగిలాయి. అయితే ముంబై ఇండియన్స్ మాత్రం అతి తక్కువ మొత్తంతో వేలానికి వెళ్తోంది. ఆ జట్టు వద్ద కేవలం రూ.2.75 కోట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ వేలం ద్వారా కేకేఆర్ తమ జట్టును దాదాపు కొత్తగా నిర్మించుకోవడానికి మంచి అవకాశం ఉంది.




# 2026 మినీ వేలాన్ని ఆపేయండి

## భారత మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప

ఐపీఎల్ 2026 మినీ వేలాన్ని ఆపేయాలని బీసీసీఐకి భారత మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప సూచించాడు. ఈ వేలం ప్రక్రియను ఆపేసి ఏడాది పాటు ఆటగాళ్లను ట్రేడ్ చేసుకునే అవకాశం కల్పించాలన్నాడు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఐపీఎల్‌లో మార్పులు చేయాలని తెలిపాడు. రెండున్నర నెలల పాటు నిర్వహిస్తున్న ఈ టోర్నీని 6 నెలల టోర్నీగా మార్చాలని సూచించాడు. ఐపీఎల్‌లో కేకేఆర్‌కు ప్రాతినిథ్యం వహించిన రాబిన్ ఊతప్ప 205 మ్యాచ్‌లు ఆడి 4952 పరుగులు చేశాడు. 2014లో కేకేఆర్ టైటిల్ గెలవడంలో రాబిన్ ఊతప్ప 660 పరుగులతో కీలక పాత్ర పోషించాడు. తాజాగా ఐపీఎల్ గురించి మాట్లాడిన రాబిన్ ఊతప్ప.. లీగ్ స్వరూపాన్ని మార్చాలన్నాడు.'ఐపీఎల్ టోర్నీని స్టార్టప్ దశకు మించి తీసుకెళ్లడం లేదు. ప్రపంచంలోనే అత్యుత్తమ క్రికెట్ లీగ్ ఇది. మారుతున్న కాలానికి అనుగుణంగా టోర్నీని మార్చాలి. వేలం ప్రక్రియను నిలిపేసి ఏడాది పాటు ట్రేడ్ విండో తెరిచి ఉంచాలి. వేలాన్ని పక్కన పెట్టి డ్రాఫ్ట్ సిస్టమ్‌ను తీసుకు రావాలి. నేను ఐపీఎల్ ఆడుతున్నప్పటి నుంచి ఈ విషయం చెబుతున్నా. కానీ వారు టీవీ వినోదం గురించి మాత్రమే ఆలోచిస్తున్నారు. డ్రాఫ్ట్ విధానం అంతకంటే గొప్పది కావొచ్చు. ఇది అభిమానులను ఆకట్టుకుంటుంది. దీన్ని అమలు చేయండి. అంతేకాకుండా ఐపీఎల్ 6 నెలల లీగ్‌లాగా ఉండాలని నేను భావిస్తున్నాడు. మధ్యలో అంతర్జాతీయ మ్యాచ్‌లను నిర్వహించాలి. కానీ, ఐపీఎల్ అభివృద్ధి చెందాలి'అని రాబిన్ ఊతప్ప పేర్కొన్నారు. డ్రాఫ్ట్ సిస్టమ్ అంటే ఆటగాళ్లను సమాన పద్ధతిలో జట్లకు కేటాయించడానికి ఉపయోగించే విధానం. అత్యుత్తమ ప్రతిభను కనబర్చే క్రికెటర్లపై ఒక ఫ్రాంచైజీ గుత్తాధిపత్యం ఉండకుండా జట్ల బలబలాల మధ్య సమతుల్యం తీసుకురావడానికి దీన్ని ప్రవేశపెట్టారు.

# బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్



## ఓర్వలేకనే గంభీర్‌పై విమర్శలు

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ అండగా నిలిచాడు. కొందరు అతని ఎదుగుదలను ఓర్వలేకనే గంభీర్‌పై విమర్శలు గుప్పిస్తున్నారని తెలిపాడు. కోల్‌కతా వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక టీమిండియా ఓటమిపాలైంది. పూర్తిగా స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై భారత బ్యాటర్లు బంతిని డిఫెండ్ చేయలేకపోయారు. దాంతో పిచ్ క్యురేటర్‌పై విమర్శలు వచ్చాయి.అయితే క్యురేటర్ తప్పిదం లేదని, తాము కోరిన పిచ్‌నే ఇచ్చాడని మ్యాచ్ అనంతరం గంభీర్ స్పష్టం చేశాడు. తమ బ్యాటర్లే పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు ఆడలేకపోయారని తెలిపాడు. దాంతో గంభీర్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. గంభీర్ అనాలోచిత నిర్ణయాల కారణంగానే టీమిండియా ఓటమిపాలైందనే అభిప్రాయం వ్యక్తమైంది. గౌహతి వేదికగా శనివారం నుంచి రెండో టెస్ట్ ప్రారంభం కానుండగా.. బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ గురువారం మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా గంభీర్‌పై వచ్చిన విమర్శలను తిప్పి కొట్టిన సితాన్షు కోటక్.. కొందరు పనిగట్టుకొని తమ హెడ్ కోచ్‌పై విమర్శలు గుప్పిస్తున్నారని అభిప్రాయపడ్డాడు.'క్యురేటర్‌పై విమర్శలు రావద్దనే గౌతమ్ గంభీర్ ఆ నిందను తనపై వేసుకున్నాడు. ఇతర దేశాలు కూడా వారి సొంతగడ్డపై తమ బలాలకు అనుగుణంగా ఉండే పిచ్‌లనే తయారు చేసుకుంటాయి. మేం కూడా సొంతగడ్డపై ఆడేటప్పుడు స్పిన్ పిచ్‌లపై ఆధారపడుతాం. స్పిన్నర్లకు కొంత సాయం లభించేలా నాలుగు, నాలుగున్నర రోజుల పాటు ఆట సాగే పిచ్‌లను ఆశిస్తాం. తొలి రెండు రోజులు పేసర్లకు సహకరించే పిచ్‌లను కోరుకుంటాం. తొలి టెస్ట్ పరాజయం అనంతరం జనాలు కేవలం గౌతమ్ గంభీర్ గురించే మాట్లాడుతున్నారు. బ్యాటర్ల వైఫల్యం గురించి కానీ బ్యాటింగ్ కోచ్ పనితీరును కానీ ప్రస్తావించడం లేదు. భారత్ ఓడిన ప్రతీసారి గంభీర్‌పైనే విమర్శలు వస్తున్నాయి. బహుషా గంభీర్ పట్ల కొంతమందికి వారి సొంత ఎజెండాలు ఉండవచ్చు. పనిగట్టుకొని విమర్శలు చేస్తున్నారు. ఇది చాలా తప్పు. కోల్‌కతా వంటి పిచ్‌లపై రాణించాలంటే బ్యాటర్ల ఫుట్‌వర్క్ బాగుండాలి. బౌలర్లు లెంగ్త్‌ను సరిగ్గా అంచనా వేయగలిగితే ఎలాంటి పిచ్‌పై అయినా రాణించగలరు.




# చరిత్ర సృష్టించనున్న రిషభ్ పంత్..


టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ చరిత్ర సృష్టించనున్నాడు. దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తర్వాత టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు అందుకున్న వికెట్ కీపర్‌గా నిలవనున్నాడు. గౌహతి వేదికగా శనివారం నుంచి సౌతాఫ్రికాతో ప్రారంభమయ్యే రెండో టెస్ట్‌తో రిషభ్ పంత్ ఈ ఫీట్ సాధించనున్నాడు.ఈ మ్యాచ్‌కు శుభ్‌మన్ గిల్ దూరం కానున్నాడు. తొలి టెస్ట్ సందర్భంగా మెడ గాయానికి గురైన శుభ్‌మన్ గిల్ ఇంకా కోలుకోలేదు. బుధవారం భారత జట్టుతో కలిసి అతను గౌహతి వెళ్లినా.. మ్యాచ్ సమయానికి ఫిట్‌నెస్ సాధించే అవకాశాలు లేవు. శుభ్‌మన్ గిల్ గాయంపై బీసీసీఐ అప్‌డేట్ ఇచ్చినా.. రెండో టెస్ట్‌కు అతన్ని దూరంగా ఉంచాలని టీమిండియా మేనేజ్‌మెంట్ నిర్ణయించినట్లు తెలుస్తోంది.శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో టీమిండియాను నడిపించిన వైస్ కెప్టెన్ రిషభ్ పంతే.. రెండో టెస్ట్‌లోనూ సారథ్యం వహించనున్నాడు. పూర్తి స్థాయి కెప్టెన్‌గా రిషభ్ పంత్‌కు ఇదే తొలి టెస్ట్ మ్యాచ్. అతనే కెప్టెన్‌గా బరిలోకి దిగితే.. ధోనీ తర్వాత భారత జట్టును నడిపించిన రెండో వికెట్‌కీపర్‌గా చరిత్రకెక్కుతాడు. 2014 వరకు ధోనీ టెస్ట్‌ల్లో టీమిండియాను నడిపించిన సంగతి తెలిసిందే. సుదీర్ఘ ఫార్మాట్‌లో భారత జట్టును నడిపించిన ఏకైక వికెట్ కీపర్ అతనే కావడం గమనార్హం. సౌతాఫ్రికాతో రెండో టెస్ట్‌తో రిషభ్ పంత్ ఈ జాబితాలో చేరనున్నాడు.ఓ ప్రముఖ వార్త సంస్థ వివరాల ప్రకారం శుభ్‌మన్ గిల్ ఇంకా ఫిట్ కాలేదని తెలుస్తోంది. కానీ రెండో టెస్ట్ ఆడేందుకు అతను ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం.

# బంగారు పతకానికి కూతవేటు దూరంలో..

## ప్రపంచకప్ ఫైనల్‌లో బాక్సర్ నిఖత్ జరీన్



ప్రపంచ బాక్సింగ్ కప్ 2025 టోర్నీలో భారత మహిళా బాక్సర్ నిఖత్ జరీన్ ఆధిపత్యాన్ని చలాయిస్తుంది. ఇప్పటికే రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన నిఖత్ జరీన్.. ఇప్పుడు మరోసారి ఫైనల్‌కు చేరి బంగారు పతకానికి కూతవేటు దూరంలో నిలిచింది. గురువారం జరిగిన పోరులో గెలిచి తుదిపోరుకు చేరడం ద్వారా నిఖత్ జరీన్ పతకాన్ని ఖాయం చేసుకుంది.మహిళల 51 కేజీల విభాగంలో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో బరిలో దిగిన నిఖత్ జరీన్.. ఉజ్బెకిస్థాన్ బాక్సర్ గనీవా గుల్సెవర్‌ను మట్టికరిపించింది. బాక్సింగ్ న్యాయనిర్ణేతలు అందరూ ఆమెను ఏకగ్రీవంగా విజేతగా ప్రకటించారు. దీంతో ప్రపంచ బాక్సింగ్ కప్ 2025 టోర్నీ ఫైనల్లో నిఖత్.. చైనీస్ తైపీకి చెందిన గువో జి జువాన్ తో బంగారు పతకం కోసం పోటీ పడనుంది. ఈ సందర్భంగా తెలంగాణకి చెందిన బాక్సర్ నిఖత్ జరీన్ మాట్లాడింది. "చాలా ఏళ్ల తర్వాత మళ్లీ నాకు మెడల్ దక్కడం హ్యాపీగా ఉంది. రాబోయే రోజుల్లో ఇదే విధంగా ముందుకు సాగుతా. గతంలో సొంత గడ్డపై ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచా. ఇప్పుడు ఈ టోర్నీ సెమీఫైనల్‌లో గెలిచి.. ఫైనల్‌లో గోల్డ్ మెడల్ సాధిస్తానని ధీమాగా ఉన్నా"నని నిఖత్ జరీన్ చెప్పుకొచ్చారు. ప్రపంచ బాక్సింగ్ కప్ ఛాంపియన్‌షిప్‌లో ఇప్పటి వరకు ఐదుగురు బాక్సర్లు ఫైనల్ చేరారు. వారిలో 57 కిలోల విభాగం సెమీస్‌లో జాస్మిన్ 5–0తో కజకిస్థాన్‌కు చెందిన సర్సెన్బెక్‌పై నెగ్గింది. 57 కిలోల విభాగంలో జాదుమణి సింగ్, 55 కిలోల విభాగంలో పవన్ బర్త్వాల్, 60 కిలోల విభాగంలో సచిన్ సివాచ్, 70 కిలోల విభాగంలో హితేశ్ గులియా కూడా ఫైనల్లో అడుగుపెట్టారు.





# నిన్న అదితి.. నేడు శ్రియా

నకిలీ వాట్సప్ క్రియేట్ చేసిన దుండగులు

నటి అదితిరావు హైదరి పేరుతో ఇటీవల నకిలీ వాట్సప్ క్రియేట్ చేసి ఒక వ్యక్తి ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో నటి శ్రియ శరణ్ ఈ నకిలీ వాట్సప్ బారినపడ్డారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. అభిమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వాట్సప్ ఎవరిదో నాకు తెలియదు. దయచేసి ఇలాంటివారితో చాట్ చేసి మీ విలువైన సమయాన్ని వృథా చేసుకోకండి. ఇలా జరగడం నాకు బాధగా ఉంది. ఇది నేను కాదు.. ఈ నంబర్ నాది కాదు. దురదృష్టం ఏంటంటే.. ఈ వ్యక్తి నా సన్నిహితులను నేను కలిసి వర్క్ చేయనున్న వారికి మెసేజ్‌లు చేస్తున్నాడు. అందరూ అప్రమత్తంగా ఉండండి అంటూ శ్రియ తెలిపారు. తన పేరు, ఫొటో వినియోగిస్తూ ఓ వ్యక్తి ఫొటోగ్రాఫర్లను మోసం చేస్తున్నాడని, అలాంటి ఫేక్ అకౌంట్ నుంచి జాగ్రత్తగా ఉండాలంటూ నటి అదితిరావు హైదరి ఇటీవల విజ్ఞప్తి చేశారు. 'నా పేరుతో పాటు ఫొటోను ప్రొఫైల్‌గా పెట్టుకొని.. ఫొటోషూట్స్ పేరిట పలువురు ఫొటోగ్రాఫర్లకు మెసేజ్ చేస్తున్నట్టు తెలిసింది. ఫొటోషూట్ లాంటి వాటికోసం ఎవరినైనా కాంటాక్ట్ అవ్వాలన్నా.. నేను వ్యక్తిగత ఫోన్ నంబరు వాడను. నా టీమ్ ద్వారానే వారిని సంప్రదిస్తుంటా. ఒకవేళ మీకు ఇలాంటి మెసేజ్‌లు వస్తే.. మా ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా తెలియజేయండి' అని పేర్కొన్నారు.




# వారణాసి నుంచి రణకుంభ పాట విడుదల

దిగ్గజ దర్శకుడు రాజమౌళి, మహేశ్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న తాజా చిత్రం వారణాసి. ఈ సినిమాకు కేఎల్ నారాయణ నిర్మాతగా వ్యవవహరిస్తుండగా ఎంఎం కీరవాణి సంగీత అందించబోతున్నాడు. ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా కుంభ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే ఇటీవలే ఈ మూవీ గ్లోబ్ ట్రాటర్ పేరుతో ఈవెంట్‌ను జరుపుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇందులో పాడిన పృథ్వీరాజ్‌కి సంబంధించిన 'రణ కుంభ' పాటను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. 'ప్రళయం ప్రళయం' అంటూ సాగే ఈ పాట గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది.

'వారణాసి' సినిమాకు సంబంధించి ఇటీవలే రామోజీ ఫిల్మ్ సిటీలో గ్లోబ్ ట్రాటర్ అనే పేరుతో ఈవెంట్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుక మొదట ప్రముఖ ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్‌లో మాత్రమే స్ట్రీమింగ్ అయ్యింది. అయితే తాజాగా ఈ వేడుకకు సంబంధించిన మొత్తం వీడియోను చిత్రబృందం యూట్యూబ్ వేదికగా వదిలింది.



# ఆంధ్రా కింగ్ తాలూకా ట్రైలర్ విడుదల

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా దర్శకుడు పి. మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న మాస్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్-మెర్విన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్.

ఈ ట్రైలర్ చూస్తుంటే ఈ చిత్రంలో రామ్.. ఒక సూపర్ స్టార్‌కి వీరాభిమానిగా కనిపించనున్నారు. కన్నడ స్టార్ ఉపేంద్ర గారు పోషించిన 'ఆంధ్రా కింగ్' పాత్రకు రామ్ ఎంతటి డైహార్డ్ ఫ్యాన్ అనే అంశాన్ని ట్రైలర్ హైలైట్ చేసింది. రామ్ పోతినేని ఎనర్జీ, మాస్ డైలాగ్స్ టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ వంటి ప్రముఖ నటులు ఇతర ముఖ్యపాత్రల్లో




## ప్రేమంటే మూవీ వేడుకల్లో

# సుమ గానం

ప్రియదర్శి, ఆనంది జంటగా నటించిన చిత్రం 'ప్రేమంటే' . నవనీత్ శ్రీరామ్ తెరకెక్కించారు. రానా దగ్గుబాటి సమర్పణలో పుస్కూర్ రామ్ మోహన్‌రావు, జాన్వీ నారంగ్ నిర్మించారు. సుమ కనకాల కీలక పాత్ర పోషించారు. ఈసినిమా నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా హైదరాబాద్‌లో లవ్ ట్రాటర్ పేరుతో వేడుక నిర్వహించారు. ఇందులో సుమ ఈ సినిమా నిర్మాతకు ఒక పాటను అంకితం చేశారు. 'అగ్గిపుల్లలాంటి ఆడపిల్ల నీవు..' అంటూ పాట పాడి సందడి చేశారు.




# 24ఏళ్లు పూర్తి చేసుకున్న అమృతం సీరియల్

తెలుగు టీవీ చరిత్రలో సువర్ణాధ్యాయంగా నిలిచిన కామెడీ సిట్‌కామ్ 'అమృతం' ప్రసారమై 24 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో అభిమానులు, సినీ ప్రముఖులు ఈ సీరియల్ జ్ఞాపకాలను పంచుకుంటూ పోస్టులతో సందడి చేస్తున్నారు. 2001 నవంబర్ 18న జెమిని టీవీలో ప్రారంభమైన ఈ సిట్‌కామ్ 2007 నవంబర్ 18 వరకు విజయవంతంగా ప్రసారమైంది. ఆరు సంవత్సరాలలో దాదాపు 313 ఎపిసోడ్‌లతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. 'అమృతం' కేవలం కామెడీ సీరియల్ మాత్రమే కాదు మధ్య తరగతి జీవితంలోని సమస్యలు, ఆశలు, నిరాశలను హాస్యం రూపంలో అద్దం పట్టించింది. ప్రముఖ నిర్మాత, రచయిత గుణ్ణం గంగరాజు ఈ హాస్య ధారావాహికను సృష్టించి, నిర్మించగా.. అమృతం పాత్రలో శివాజీ రాజా, నరేష్, హర్షవర్ధన్ కాలానికి అనుగుణంగా నటించారు. అంజి పాత్రలో గుండు హనుమంతురావు నటించగా.. సర్వం పాత్రలో వాసు ఇంటూరి, అప్పాజీ పాత్రలో శివన్నారాయణ నరిపెద్ది నటించి మెప్పించారు.



# మరో వివాదంలో నటుడు ధనుష్

టీవీ నటి మాన్యా ఆనంద్ సంచలన వ్యాఖ్యలు

నిత్యం ఏదో ఓ వార్తలో ప్రధానంగా నిలిచే తమిళ స్టార్ హీరో ధనుష్ పై మరో కొత్త వివాదం రేగింది. ఈసారి ప్రముఖ టీవీ నటి మాన్యా ఆనంద్ చేసిన సంచలన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించిన విషయాలు ఇప్పుడు తమిళ సినీ పరిశ్రమలో పెద్ద కలకలం రేపుతున్నాయి.వివరాల్లోకి వెళితే.. ధనుష్ హీరోగా చేస్తున్న ఓ సినిమాలో ముఖ్యమైన పాత్ర ఇస్తామని చెప్పి ఆయన మేనేజర్ శ్రేయాస్ తనను సంప్రదించాడని, నేను కూడా 'ఒక మంచి అవకాశం వస్తుందని నిజంగా నమ్మాను. కానీ రోజులు గడిచేకొద్దీ వాళ్లు అడిగిన మాటలు, ప్రవర్తన చూసి నేను షాక్ అయ్యానని పేర్కొంది. 'పాత్ర కోసం కొన్ని కమిట్‌మెంట్‌లు ఇవ్వాలి' అని సూచిస్తూ, ధనుష్‌తో 'అడ్జస్ట్మెంట్' చేయాలని ఒత్తిడి తెచ్చినట్లు ఆమె ఆరోపించింది. వారి అసలు ఉద్దేశం త్వరగానే తెలుసుకుని నేను జాగ్రత్త పడ్డానని కానీ పాత్ర కోసం మహిళలపై ఇలాంటి ఒత్తిడి తేవడం చాలా తప్పని మాన్యా ఇంటర్వ్యూలో తెలిపింది. ఆ విషయం నన్ను తీవ్రంగా కలచివేసిందని వివరించింది. ఇంకా మాన్యా మాట్లాడుతూ..ఇలాంటి ఒత్తిళ్లు, 'అడ్జస్ట్మెంట్' పేరుతో జరిగే అనైతిక డిమాండ్లు చిత్రపరిశ్రమలో ఇంకా కొనసాగుతున్నాయని, కొత్తగా వచ్చే నటీమణులు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు భయంతో బయట పెట్టలేరని, ఈ విషయాలు బహిరంగంగా చెప్పడానికి చాలా ధైర్యం కావాలని, తనలాంటి వారు మాట్లాడితేనే మార్పు వస్తుందని ఆమె అన్నారు. అయితే.. అమె ఈ ఘటన ఎప్పుడు జరిగింది, ఏ సినిమా విషయంలో చోటు చేసుకున్నది, ఇప్పుడే ఎందుకు బయట పెట్టిందనే విషయాలు మాత్రం చెప్పలేదు.

అయితే అయితే ధనుష్, లేదా ఆయన టీమ్, మేనేజర్ శ్రేయాస్ ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు ఎవరూ స్పందించలేదు. అయితే.. వైరల్‌గా మారిన ఈ వివాదంపై అరోపణలు చేసిన నటి మాన్యా ఆనంద్ స్పందించి ఇన్స్టాలో ఓ న్యూస్ షేర్ చేసుకుంది. నా ఇంటర్వ్యూ అధారంగా చాలా ఛానళ్లు ధనుష్‌పై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నాయని స్పష్టం చేసింది. దయచేసి ఒరిజినల్ వీడియోను చూసి ఓ నిర్ణయానికి వచ్చి మట్లాడండి అని కోరింది. నన్ను సంప్రదించిన వ్యక్తి తన పేరు శ్రేయాస్ అని చెప్పుకుంటూ సినిమాకి అవకాశాలు ఇస్తానని మాట్లాడిన వ్యక్తి నిజమైనవాడు కాకపోవచ్చని నేను ఆ వీడియోలో స్పష్టంగా పేర్కొన్నానని, ఆ నంబర్‌ను ధనుష్ సర్ టీమ్‌కు పంపించి నిజానిజాలు తెలుసుకుంటానని కూడా చెప్పానని వివరించింది. అందరూ దయచేసి తప్పుడు వార్తలు వైరల్ చేయవద్దని

వేడుకుంది..ట్రోలింగ్, వైరల్ చేసే ముందు ఒరిజినల్ వీడియోను చూడండి అని కోరింది. మాన్య గతంలో తెలుగులో జెమిని టీవీలో వచ్చిన భాగ్య రేఖ అనే సీరియల్‌లోనూ నటించింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,